Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను

ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక
The Largest Circulated Telugu Fortnightly

సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహావంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రీబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్క్యూలేషన్ ఇన్‌చార్జిలు కావలెను

వెంటనే కావలెను • బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు ఆర్‌సి ఇన్‌చార్జిలు •మండల రిపోర్టర్లు

అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 265 | హైదరాబాద్ | ఆదివారం 09 ఆగస్టు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# రెడ్లకు ఒకటి.. ఎస్టీలకు మరొకటి..

## కేబినెట్ విస్తరణకు అధిష్ఠానం గ్రీన్‌సిగ్నల్

- పాత మంత్రులను టచ్ చేయకుండా విస్తరణ
- ఈసారి రంగారెడ్డి జిల్లాకు ప్రాధాన్యం
- రెండు వర్గాల్లోనూ భారీగా ఆశావహులు
- ఈసారైనా పదవులు భర్తీ చేస్తారా?

తెలంగాణలో ఖాళీగా ఉన్న రెండు మంత్రిపదవులు భర్తీ చేసేందుకు అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. కర్ణాటక ఉదంతం తర్వాత తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ, మార్పులు చేర్పుల అంశాన్ని పక్కనపెట్టినట్లు ప్రచారం జరిగినా.. అలా చేస్తే అసంతృప్తి మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్న ఢిల్లీ పెద్దలు ఖాళీగా ఉన్న రెండు స్థానాలు భర్తీ చేసుకునేందుకు అనుమతి ఇచ్చినట్లు తెలుస్తోంది. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ జరిగితే కచ్చితంగా కొందరికి స్థాన చలనం ఉంటుందని మొన్నటి వరకు చర్చ జరగగా, ఇప్పటి వరకు ఉన్న మంత్రులెవరినీ టచ్ చేయకుండా ఖాళీగా ఉన్న రెండు స్థానాలను మాత్రమే భర్తీ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం.

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయింది. పలువురు సీనియర్, జూనియర్ ఎమ్మెల్యే మంత్రి పదవులపై ఆశలు పెట్టుకున్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనకు మంత్రి పదవి ఇవ్వాలంటూ

- మిగతా 2వ పేజీలో




### తేనెతుట్టే కదిలిస్తారా?

తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు అధిష్ఠానం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందన్న ప్రచారం ఇప్పటిది కాదు. ప్రభుత్వం ఏర్పాటు అయిన నాటి నుంచి జరుగుతున్నదే. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లిన ప్రతీసారి తెరపైకి వస్తున్న విషయమై. పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు పూర్తి అయినా ఇంకా రెండు కేబినెట్ బెర్త్‌లు ఖాళీగా ఉన్నాయి. పలువురు మంత్రులు సీఎం మాట వినడం లేదు. అయినా అధిష్ఠానం పెద్దలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. తాజాగా కర్ణాటకలో సీఎం.. మంత్రివర్గంలో మార్పులు అక్కడి పార్టీలో పెను దూమారాన్నే రేపాయి. తెలంగాణలోనూ పరిస్థితి ఏమంతగా తీసిపోలేదు. పలువురు సీనియర్లు తమకు మంత్రివర్గంలో చోటు కావాలని ఎప్పటి నుంచో కోరుతున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి లాంటి వారు బహిరంగంగానే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మళ్లీ తెరపైకి వచ్చిన మంత్రివర్గ విస్తరణ అంశం ఇప్పటికైనా తీరం చేరుతుందా? లేక ఎప్పటిలాగే ప్రచారంగా మిగులుతుందా వేచి చూడాల్సిందే.



## సమస్యలకు పరిష్కారాలు కనుగొనాలి

### ప్రశ్నలు అడగడంతోనే ఆగిపోకూడదు

- గ్రాడ్యుయేట్లుగా మరింతమంది మహిళలు రావాలి
- చిప్స్ నుంచి షిప్స్ వరకు.. ఆవిష్కర్తలు యువతనే !
- ఢిల్లీ ఐఐటీ స్నాతకోత్సవంలో ప్రధాని మోదీ సందేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 08 (ప్రజాతీర్పు)

'సవాళ్లును సమర్ధం గా ఎదుర్కొని నిలబడిన వారినే విజయం వరిస్తుంది. నేటి యువ తతరం శక్తిసామర్థ్యాలపై నాకు సంపూర్ణమైన విశ్వాసం ఉంది. యువత కేవలం ప్రశ్నలు అడగడంతోనే ఆగిపోకుండా సమస్యలకు

- మిగతా 2వ పేజీలో



## నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలి

### హైడ్రా డ్రైవర్ పోస్టుల భర్తీకి వస్తే అవమానిస్తారా?

- 2 లక్షల ఉద్యోగాల హామీ బోగస్ అయింది
- విద్యార్థులు, నిరుద్యోగులంటే ప్రభుత్వానికి ఎందుకంత కక్ష: మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, ఆగస్టు 08 (ప్రజాతీర్పు)

హైడ్రా డ్రైవర్ పోస్టుల భర్తీకి వచ్చిన నిరుద్యోగులను అవమానిస్తారా, నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. అధికారం కోసం ఎన్నికల సమయంలో విద్యార్థులు, నిరుద్యోగులను నెత్తిన పెట్టుకుని, ఉద్యోగాలు ఇస్తామని హామీలు గుప్పించారు. ఇప్పుడు అదే నిరుద్యోగులు ఉద్యోగాల కోసం రోడ్ల మీదకు వస్తే వారి పట్ల ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా? అని ప్రశ్నించారు. ఈ మేరకు శనివారం 'ఎక్స్' వేదికగా హరీశ్‌రావు స్పందిచారు. హైడ్రాలో కేవలం 150 డ్రైవర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తే వేలాది మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకునేందుకు తరలివచ్చారని, ఇది నిరుద్యోగుల తప్పా? లేక ఉద్యోగాలు

- మిగతా 2వ పేజీలో




## పదేళ్లలో 152 పేపర్ లీకులు

### 7.5 కోట్ల మంది విద్యార్థుల భవిత అంధకారం

- దేశంలో నిరుద్యోగులు 40 కోట్ల మంది
- ప్రతి 150 మందిలో ఒక్కరికే ప్రభుత్వ కొలువు
- దేశ యువత ఒక్కటి కావాలి
- కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి: రాహుల్‌గాంధీ

# తెలంగాణ ఉద్యమ స్థాయిలో జల పోరాటం వస్తుంది

## నీటి హక్కులకు మించిన మరో ప్రాధాన్యం భారాసకు లేదు

- జీఆర్ఎంబి సమావేశంలో ఏం మాట్లాడతారో సీఎం చెప్పాలి
- 'హిల్ట్'పై ప్రజలను జాగృతం చేస్తాం
- హరీశ్‌రావు గుడికి పోతే తప్పా?
- మీడియాతో ఇష్టాగోష్ఠిలో కేటీఆర్

హైదరాబాద్, ఆగస్టు 08 (ప్రజాతీర్పు)

"గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు(జీఆర్ఎంబీ) సమావేశం ఎజెండాను ఒప్పుకొన్నారా? ఈ సమావేశానికి హాజరవుతారా? వెళ్తే తెలంగాణ ప్రజల తరఫున ఏం మాట్లాడుతారో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పాలి" అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ స్థాయిలో జల ఉద్యమం వస్తుందని, రాష్ట్ర నీటి హక్కులకు మించిన మరో ప్రాధాన్యం భారాసకు లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్ నందినగర్‌లోని తన నివాసంలో శనివారం కేటీఆర్ మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. "నదీ జలాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నష్టం కలిగించేలా వ్యవహరిస్తే తిరుగుబాటు తప్పదు. కేంద్ర ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకుని రాష్ట్రానికి నీటి వాటాలో అన్యాయం చేస్తే తెలంగాణలో మరో ఆందోళన వస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చెప్పుచేతల్లో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోంది. నీటిపారుదల శాఖ సలహాదారుగా ఉన్న ఆదిత్యనాథ్ దాస్‌ను వెంటనే తొలగించాలి. మేం లక్షల మంది రైతులతో కలిసి పంపులను ఆన్ చేస్తామంటే మహబూబ్‌నగర్ జిల్లాలో శనివారం పంపులను ప్రారంభించారు. పాలమూరు బిడ్డ అని చెప్పుకొనే రేవంత్‌రెడ్డికి.. ఆ ప్రాంతానికి నీళ్లిచ్చే సోయి లేదు. నదుల నుంచి

- మిగతా 2వ పేజీలో






## భారత్‌పై 100% సుంకాలు

### చైనా, అజర్‌బైజాన్, హంగేరీ, స్లోవేకియా దేశాలపై కూడా

- రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలే అమెరికా టార్గెట్
- ఇరాన్, రష్యాపై ఆంక్షలు విధించే బిల్లుకు సెనెట్ ఆమోదం

వాషింగ్టన్, ఆగస్టు 8

రష్యా నుంచి ముడి చమురు, సహజ వాయువు కొనుగోలు చేసే దేశాలను అమెరికా టార్గెట్ చేసింది. ఉక్రెయిన్‌పై రష్యా సాగిస్తున్న యుద్ధానికి చమురు వ్యాపారమే ఆర్థిక

- మిగతా 2వ పేజీలో



## భూసేకరణకు రూ.5 వేల కోట్లు

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ఇప్పటికే 2వేలకోట్లు విడుదల.. త్వరలో మరో 3 వేల కోట్లు

ఉమ్మడి కరీంనగర్‌లోని సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష

హైదరాబాద్, ఆగస్టు 08 (ప్రజాతీర్పు)

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పునరావాసం--పునర్నిర్మాణానికి నిధుల కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, ఇందుకోసం రూ.5 వేల కోట్లు సమకూర్చేందుకు సీఎం

- మిగతా 2వ పేజీలో

# మళ్లీ ఎన్నికల వేడి

## వచ్చే ఏడాది రెండు ఎమ్మెల్సీ స్థానాలకు.. ఇప్పటి నుంచే రంగంలోకి దిగిన ఆశావహులు

- పట్టునిలుపుకోవాలని కాంగ్రెస్ వ్యూహం
- బీఆర్ఎస్‌లో కనిపించని సందడి
- మళ్లీ పాగా వేయాలని కమలం యత్నం

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

తెలంగాణ మళ్లీ ఎన్నికల వేడి రగులుకుంది. రెండు పట్టభద్రుల స్థానాలకు వచ్చే ఏడాది ఎన్నికలు జరగనుండగా ఇప్పటి నుంచి రాజకీయ సందడి ప్రారంభమైంది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ సహా బీజేపీలు ఈ ఎన్నికల ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయి. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్, అలాగే వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గాల స్థానాల గడువు 2027 మార్చి నాటితో ముగియనుంది. దీంతో మరో రెండు మూడు నెలల్లోనే కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియకు శ్రీకారం చుట్టేందుకు ఎన్నికల



సంఘం సమాయత్తమవుతోంది. ఇదే క్రమంలో రాజకీయ పార్టీల్లో అభ్యర్థుల ఎంపిక, ఓటర్ల నమోదు బాధ్యతలపై ముందస్తు చర్చలు జోరందుకున్నాయి. సాధారణంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోరు అనగానే కేవలం ఓటింగ్

- మిగతా 2వ పేజీలో

# రెడ్లకు ఒకటి.. ఎస్టీలకు మరొకటి..

## కేబినెట్ విస్తరణకు అధిష్ఠానం గ్రీన్‌సిగ్నల్

(మొదటిపేజీ తరువాయి)




ఇప్పటికే పలు దఫాలుగా కేంద్ర పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లారు. పలు సందర్భాల్లో బహిరంగంగానూ మంత్రి పదవి దక్కలేదని తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇలా పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యే మంత్రి పదవి కోసం తమవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే, కేబినెట్ విస్తరణకు అధిష్ఠానం గ్రీన్‌సిగ్నల్ ఇస్తే ఈ దఫాలో ఖాళీగా ఉన్న రెండు బెర్త్‌లలో ఎస్టీ, రెడ్డి సామాజిక వర్గాల వారికి చాన్స్ దక్కే అవకాశం ఉంది. ఎస్టీ సామాజిక వర్గం నుంచి రేసులో రామచంద్రునాయక్, బాలునాయక్‌లు ఉన్నట్లు సమాచారం. వీరిలో ఒకరికి మంత్రి పదవి దక్కే అవకాశాలు ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మరోవైపు.. రెడ్డి సామాజిక వర్గం నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, సుందర్శన్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డిల పేర్లు వినిపిస్తున్నాయి. తెలంగాణ కేబినెట్లో ప్రస్తుతం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు ఎలాంటి ప్రాతినిధ్యం లేదు. స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌కుమార్ కొనసాగుతున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి కేటాయించాలని స్థానిక నేతలు కోరుతున్నారు. అధిష్ఠానం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు ప్రాధాన్యం ఇస్తే.. ఆ జిల్లాకు చెందిన మల్ రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్ రెడ్డిలలో ఎవరికో ఒకరికి మంత్రి పదవి దక్కే అవకాశం ఉందన్న చర్చ కాంగ్రెస్ వర్గాల్లో జరుగుతోంది. మరోవైపు.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. రేసులో సుందర్శన్ రెడ్డి పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. మరో పది రోజుల్లో మంత్రివర్గ విస్తరణ ప్రక్రియ పూర్తవుతుందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటుండగా.. వీరిలో ఎవరిని మంత్రి పదవి వరిస్తుందనేది ఉత్కంఠగా మారిందిం.

# భారత్‌పై 100% సుంకాలు

(మొదటిపేజీ తరువాయి)

దన్ను అని భావిస్తూ, ఆ దేశం నుంచి చమురు కొనే భారత్, చైనా, అజర్‌బైజాన్, హంగేరీ, స్లొవేకియా ఉత్పత్తులపై 100 సుంకాలు విధించాలని నిర్ణయానికి వచ్చింది. దీనిలో భాగంగానే అమెరికన్ సెనెట్ శనివారం రష్యా, ఇరాన్‌పై ఆంక్షలు విధించే బిల్లుకు ఆమోదం తెలిపింది. 86--11 ఓట్ల మెజారిటీతో బిల్లు ఆమోదం పొందింది. అగ్రరాజ్యం బిల్లుకు 'లిండ్సే వో గ్రాహం రష్యా, ఇరాన్ ఆంక్షల చట్టం-2026' అని నామకరణం చేసింది. కొత్త చట్టం ద్వారా ఆ ఐదు దేశాల ఉత్పత్తులపై 100 శాతం వరకు సుంకాలు విధించే అధికారం అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు లభిస్తుంది. రిపబ్లికన్ సెనేటర్ లిండ్సే గ్రాహం, డెమోక్రాట్ నేత రిచర్డ్ బ్లూమెంతాల్ సంయుక్తంగా ఈ బిల్లును రూపొందించారు. ఇటీవల లిండ్సే గ్రాహం హఠాన్మరణం చెందారు. ఆయన జ్ఞాపకార్థం ఈ బిల్లును సెనెట్ త్వరితగతిన ఆమోదించింది. చట్టం పూర్తిగా అమలులోకి రావడానికి ముందు ఈనెల 31న అమెరికా ప్రజాప్రతినిధుల సభ 'హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్' ఆమోదం పొందాల్సి ఉంది.

# పదేళ్లలో 152 పేపర్ లీకులు

**లక్నో, ఆగస్టు 8:**

గడిచిన పదేళ్ల కాలంలో దేశంలో 152 ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని, లీక్‌ల కారణంగా 7.5 కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారమైందని ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో శనివారం సాయంత్రం ఆయన 'ఛాత్రోన్ కీ గూంజ్' (విద్యార్థి గళం) పేరిట విద్యార్థులతో ముఖాముఖి నిర్వహిం చారు. దేశ కాలమాన పరిస్థితులపై వారితో సుమారు గంటపాటు చర్చించారు. ప్రస్తుతం ప్రతి వెయ్యి మందిలో కేవలం 12 మందికి మాత్రమే, సెక్యూర్ ఉద్యోగాలు లభిస్తున్నాయని గణాంకాలతో సహా వివరించారు. తన ప్రసంగంలో భాగంగా 'దర్ద్, డేటా, దౌలత్" (బాధ, సమాచారం, సంపద) అనే మూడు అంశాలను లేవనెత్తారు. దేశంలోని 40 కోట్ల మంది నిరుద్యోగ బాధను అనుభవిస్తున్నారని అంచనా వేశారు. నేటి విద్యా వ్యవస్థ, ఆర్థిక పరిస్థితులు యువతను తీవ్రమైన చక్రవ్యూహంలో పడేశాయని ఆరోపించారు. యువతకు సరైన అవకాశాలు ఇవ్వకుండా కేవలం సామాజిక మాధ్యమాల్లో కాలక్షేపం చేసేలా తీర్చిదిద్దుతున్నారని దుయ్యబట్టారు. ప్రస్తుత కాలం సోషల్ మీడియా రీల్స్ చూడడం, చేయడం పరిపాటి అయిందని వాపోయారు. యువత రోజుకు ఎన్ని రీల్స్ అయినా చూసుకోవచ్చని, గిగ్‌వర్కర్లుగా మారి బ్లింకిట్, ఉబెర్ వంటి సంస్థల్లో పని చేసుకోవచ్చని, కానీ.. వారికి మాత్రం శాశ్వత ఉద్యోగాలు దక్కవని అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రులు తమ కష్టార్జితమైన లక్షలాది రూపాయలను ఖర్చు చేసి పిల్లలకు బీఏ, ఎంఏ వంటి డిగ్రీ పట్టాలు ఇప్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం డిగ్రీ సర్టిఫికెట్లు కేవలం కాగితపు ముక్కలుగా మిగిలిపోతున్నాయని, వాటివల్ల ఎలాంటి ఉద్యోగ హామీ లభించడం లేదని అభిప్రాయపడ్డారు. యువతకు దక్కాల్సిన దౌలత్ కొద్దిమంది పాలకులు, బడా వ్యాపారవేత్తల చేతుల్లోకి వెళ్తోందని ఆరోపించారు. డబ్బుంటే చాలు పరీక్ష పేపర్లు ఇంటర్నెట్, టెలిగ్రామ్ యాప్‌ల్లో దొరుకుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసేందుకు యావత్ దేశ యువత ఒక్కటి కావాలని పిలుపునిచ్చారు. మరిన్ని ఐక్య ఉద్యమాలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నోట్ల రద్దు, హేతుబద్ధత లేని జీఎస్టీ విధానాల కారణంగా దేశీయ తయారీ రంగం దెబ్బతిన్నదని వివరించారు. మన తయారీ రంగం దెబ్బతినడంతో దేశంలో ఎక్కడ చూసినా 'మేడ్ ఇన్ ఇండియా' కాకుండా 'మేడ్ ఇన్ చైనా', 'మేడ్ ఇన్ వియత్నాం' వస్తువులే దర్శనమిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. స్టార్టప్‌ల విషయానికి వస్తే, దేశంలోని బ్యాంకులు సామాన్య యువతకు, చిన్నవ్యాపారులకు రూపాయి రుణం ఇవ్వడంలేదని విమర్శలు గుప్పించారు. కేవలం అదానీ, అంబానీ లాంటి పారిశ్రామికవేత్తలకే కోట్లు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమయ్యే ప్రతి 150 మంది అభ్యర్థుల్లో ఒక్కరికే ఉద్యోగం వచ్చే దుస్థితి ఉందన్నారు. ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరించడం వల్ల వేలాది కొలువులు తుడిచిపెట్టుకుపోయాయని తెలిపారు.

### ప్రభుత్వ రంగాలు కుదేలు

2014 కంటే ముందు ప్రభుత్వ రంగ సంస్థల్లో దాదాపు 14 లక్షల ఉద్యోగాలు ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 7 లక్షలకు పడిపోయిందని తెలిపారు. కార్పొరేట్ ఉద్యోగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రవేశం వల్ల, ఉద్యోగుల జీవితాలు రోడ్డున పడుతున్నాయని రాహుల్‌గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు.



# మళ్లీ ఎన్నికల వేడి

(మొదటిపేజీ తరువాయి)

కాకుండా, దానికి ముందు ఓటర్లుగా పట్టభద్రులను సంతృప్తికరంగా నమోదు చేయించడమే అభ్యర్థి సగానికి పైగా గెలుపును నిర్ణయిస్తుంది. దీంతో ప్రధాన పార్టీలు రంగంలోకి దిగకముందే ఆశావహులు తమ స్థాయిలో గ్రౌండ్ వర్క్ ప్రారంభించారు. నోటిఫికేషన్ రాకముందే టికెట్ ఆశిస్తున్న నాయకులు డిగ్రీ కళాశాలలు, ఉద్యోగుల సంఘాలు, ఐటీ కంపెనీలు, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల వేదికగా తమ ప్రచార పర్వాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు.

### పోటాపోటీ..

ఈసారి పట్టభద్రుల ఎన్నికలకు పోటీ తీవ్రంగా ఉంది. ఈ ఉపఎన్నికలో గెలిచిన తీన్మార్ మల్లన్న మళ్లీ పోటీకి ఇప్పటినుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. తన సోషల్ మీడియా నెట్‌వర్క్, గ్రాడ్యుయేట్ గ్రూపులతో పాటు గతంలో సంపాదించిన ఓటు బ్యాంకును నిలబెట్టుకోవడానికి ఆయన క్షేత్రస్థాయిలో కసరత్తు మొదలుపెట్టారు. మరోవైపు భారతీయ జనతా పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది. పట్టభద్రులు, పట్టణ ప్రాంత విద్యావంతులు, ఉద్యోగులు సాంప్రదాయకంగా తమకే అనుకూలంగా ఉంటారనేది బీజేపీ నమ్మకం. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ స్థానంలో గతంలో ఎన్. రామచందర్‌రావు విజయం సాధించిన చరిత్ర ఉండటంతో, ఈ సీటును తిరిగి కైవసం చేసుకోవాలని కమలం పార్టీ పట్టుదలతో ఉంది. సీనియర్ నాయకులతో పాటు యువ మోర్చా, విద్యార్థి సంఘాల రికార్డు ఉన్న నాయకులు ఈ సీటు నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. బీజేపీ సైతం ఓటర్ల నమోదు ప్రారంభమయ్యే నాటికే అధికారికంగా లేదా సూచనప్రాయంగా అభ్యర్థులను ప్రకటించి ఫీల్డ్‌లోకి దించాలని భావిస్తోంది.

### కాంగ్రెస్ వ్యూహం..

రెండుస్థానాలను కాంగ్రెస్ ఖాతాలో వేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న సమయంలో ఈ ఎన్నికలు జరగడం, దాదాపు తెలంగాణలోని పాత ఆరు జిల్లాల పరిధిలో ఓటర్లు ఉండటంతో ఈ రెండుస్థానాల్లో విజయం సాధిస్తే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆ వైబ్ ఉంటుందని భావిస్తున్నారు. అందుకే పక్కా వ్యూహంతో అభ్యర్థులను ఎంపిక చేయాలని భావిస్తున్నట్లు సమాచారం.

### బీఆర్‌ఎస్ వైఖరెంటో..

ఎమ్మెల్సీ ఎన్నికల వేళ బీఆర్‌ఎస్ పార్టీ వైఖరి ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. శాసనసభ, లోక్‌సభ ఎన్నికల అనంతరం గులాబీ పార్టీ తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటోంది. అయితే పట్టభద్రుల ఓటర్లలో మళ్లీ పట్టు సాధించకపోతే అర్బన్ ఓటర్లలో పార్టీ ప్రభావం తగ్గిపోతుందనే ఆందోళన బీఆర్‌ఎస్ అధిష్టానంలో ఉంది. మరి బీఆర్‌ఎస్ తరపున పోటీ ఉంటుందా లేదా అంటే.. కచ్చితంగా అభ్యర్థులను నిలబెట్టక తప్పని పరిస్థితి. అయితే అధికార కాంగ్రెస్, దూకుడు మీదున్న బీజేపీని తట్టుకుని, ఆర్థికంగా, యంత్రాంగ పరంగా ఓటర్ల నమోదు ప్రక్రియను భుజాన వేసుకునే బలమైన అభ్యర్థిని వెతకడమే బీఆర్‌ఎస్‌కు పెద్ద పరీక్షగా మారింది. వాట్సాప్ గ్రూపులు, యూట్యూబ్ ఛానెళ్లు, ఫేస్‌బుక్ ఐటీ కమ్యూనిటీలలో ఇప్పటికే ఓటర్ల నమోదు అవగాహన ప్రచారాలు మొదలయ్యాయి. నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, ఉద్యోగుల పీఆర్‌సీ, పెన్షన్ సవరణలు వంటి అంశాలు ప్రధాన ఎన్నికల అజెండాగా మారనున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు రంగానికి చెందిన నిరుద్యోగ పట్టభద్రులు ఎటువైపు మొగ్గు చూపుతారనే అంశం గెలుపోటముల్ని నిర్ణయించనుంది.



# నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలి

(మొదటిపేజీ తరువాయి)

కల్పించడంలో విఫలమైన మీ ప్రభుత్వం తప్పా? అని నిలదీశారు. ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులను సీఎం స్థాయిలో క్రిమినల్ వేస్ట్ అని అవమానించడం, ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగులను అధికారులు దుర్భాషలాడటం చూస్తుంటే యథా రాజా.. తథా అధికారులు అన్న సామెత గుర్తుకొస్తోందని ఎద్దేవా చేశారు. అధికారుల నోటివెంట ఇలాంటి మాటలు రావడం మరింత బాధాకరమన్నారు. ఉద్యోగం కోసం వచ్చిన యువతను గౌరవంగా చూడాల్సిన అధికారులు వారినే అవమానిస్తే ఇక ఈ ప్రభుత్వం ఎవరి కోసం పనిచేస్తున్నట్టు? అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని, 32 నెలలు దాటింది, ఆ హామీ ఏమైంది? అని నిలదీశారు. రెండు లక్షల ఉద్యోగాలు నిజంగా భర్తీ చేసి ఉంటే.. ఈరోజు 150 డ్రైవర్ పోస్టుల కోసం వేలాది మంది నిరుద్యోగులు ఇలా క్యూలో నిలబడాల్సిన పరిస్థితి వచ్చేదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నీ రెండు లక్షల ఉద్యోగాల హామీ బోగస్.. నీ జాబ్ క్యాలెండర్ బోగస్.. నిరుద్యోగులకు నువ్వు ఇచ్చిన హామీలు బోగస్' అని మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతలో నిరాశ పెరుగుతోందన్నారు. నోటిఫికేషన్లు సక్రమంగా రాకపోవడంతో పీజీ, పీహెచ్‌డీ వంటి ఉన్నత విద్య చదివిన యువత కూడా చిన్నచిన్న పోస్టుల కోసం పోటీ పడాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. ఉద్యోగాలు ఇవ్వాల్సిన ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వడం లేదని, భరోసా ఇవ్వాల్సిన ముఖ్యమంత్రి ఏకంగా విద్యార్థులపైనే అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డిని నిరుద్యోగులు జాలి అడగడం లేదని, వారు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడుగుతున్నారని తెలిపారు. ఉద్యోగం అడగడం, ప్రశ్నించడం, ప్రభుత్వాన్ని నిలదీయడం నేరం కాదని పేర్కొన్నారు. ఉద్యోగాలు ఇవ్వలేని ప్రభుత్వం కనీసం ఉద్యోగం కోసం వచ్చిన నిరుద్యోగులను గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికారు. నిరుద్యోగులపై అనుచితంగా, అసభ్యంగా మాట్లాడిన అధికారులపై వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. వారిని అవమానించినందుకు విద్యార్థి, నిరుద్యోగలోకానికి ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# భూసేకరణకు రూ.5 వేల కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే రూ.2 వేల కోట్లు విడుదల కాగా.. మరో రూ.3 వేల కోట్ల విడుదల ప్రక్రియ కొనసాగుతోందన్నారు. నిధుల కొరతతో పూర్తికి చేరువైన ఏ సాగునీటి ప్రాజెక్టు కూడా నిలిచిపోకూడదని స్పష్టం చేశారు. కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల పరిధిలోని సాగునీటి ప్రాజెక్టులపై శనివారం సచివాలయంలో నిర్వహించిన సమీక్షలో మంత్రి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి కరీంనగర్ ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇతర మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రభుత్వ విప్‌లు సీహెచ్ విజయ రమణారావు, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, కౌశిక్‌రెడ్డి, మేడిపల్లి సత్యం, ఎమ్మెల్సీలు భాను ప్రకాశ్ రావు, అంజిరెడ్డి, ఎల్. రమణ, నాలుగు జిల్లాల కలెక్టర్లు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

భూసేకరణ, పునరావాసం--పునర్నిర్మాణం, అటవీ, పర్యావరణ అనుమతులను సాధారణ అంశాలుగా చూడకుండా అత్యంత ప్రాధాన్యంగా పరిష్కరించాలని కలెక్టర్లను ఉత్తమ్ ఆదేశించారు. ఏ ప్రాజెక్టుకు ఎంత నిధులు అవసరమో వెంటనే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఆర్థిక అనుమతులు, నిధుల విడుదలకు సంబంధించిన ప్రక్రియలో జాప్యం చేయెుద్దన్నారు. ఇంజనీరింగ్ పనులు కొనసాగుతూనే.. వీలైన ప్రాంతాల్లో భూసేకరణ, భూయజమానులకు పరిహారం, నిర్వాసిత కుటుంబాలకు పునరావాస చర్యలను సమాంతరంగా చేపట్టాలని సూచించారు.

### మిడ్‌మానేరు ఎడమ కాలువకు మళ్లీ కదలిక

సుమారు నాలుగున్నరేళ్లుగా నిలిచిపోయిన మిడ్‌మానేరు ఎడమ కాలువ మిగులు పనులను వెంటనే ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. భూసంబంధిత సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు. సవరించిన అంచనాలు, భూసేకరణ, టెండర్లు, చట్టబద్ధ అనుమతుల ప్రక్రియలను సమాంతరంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నిర్దిష్ట కాలపరిమితితో కార్యాచరణ రూపొందించి పనులు మళ్లీ నిలిచిపోకుండా చూడాలన్నారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో ప్రతిపాదించిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి పత్తిపాక రిజర్వాయర్ ప్రాజెక్టును వేగంగా ముందుకు తీసుకెళ్లాలని ఉత్తమ్ ఆదేశించారు. ధర్మపురి, చొప్పదండి, పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాలకు ఈ ప్రాజెక్టు వల్ల ప్రయోజనం చేకూరనుందన్నారు. జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని రోళ్లవాగు ప్రాజెక్టు పనులు 96 శాతం పూర్తయ్యాయని, ప్రస్తుతం ఉన్న 0.250 టీఎంసీల నిల్వ సామర్థ్యాన్ని 0.949 టీఎంసీలకు పెంచి చివరి ఆయకట్టులోని దాదాపు 15 వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యం అని మంత్రి చెప్పారు. ప్రాజెక్టుల వారీగా పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్, అటవీ, పర్యావరణ అనుమతులపై ప్రత్యేక జాబితా రూపొందించాలని ఉత్తమ్ ఆదేశించారు.

# సమస్యలకు పరిష్కారాలు కనుగొనాలి

(మొదటిపేజీ తరువాయి)

పరిష్కారం కనుగొనాలి. జీవితంలో నిరంతరం నేర్చుకునే తత్వ మే విజయాన్ని అందిస్తుంది. ప్రపంచం అ త్యంత వేగంగా మారుతున్నది. ఇలాంటి తరుణంలో సవాళ్లను అవకాశాలుగా మలచుకునేవారే నిజమైన విజేతలవుతారు' అని ప్రధాని మోదీ సందేశమిచ్చారు. దేశ రాజధానిలోని ఐఐటీక్యాంపస్‌లో శనివారం నిర్వహించిన 57వ స్నాతకోత్సవానికి ఆయ న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా క్యాంపస్‌లో 'పరం ప్రజ్ఞ' అనే ఏఐ ఆధారిత సూపర్ కంప్యూటింగ్ కేంద్రాన్ని ప్రారం భిం చారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు రాష్ట్రపతి స్వర్ణపతకం, డైరెక్టర్ స్వర్ణపతకం, శంకర్ దయాళ్‌శర్మ స్వర్ణపతకాలను ప్రదానం చేశారు. అనంతరం ప్రధాని ప్రసంగిస్తూ.. ఐఐటీలోకి మరింతమంది మహిళా గ్రాడ్యుయేట్లు రావాలని ఆకాంక్షించారు. ఐఐటీ డిగ్రీ కేవలం సీజీ పీఏ లేదా అధిక వేతన ప్యాకేజీలకు మాత్ర మే పరిమితం కాకూడదని, సంక్లిష్టమైన సమస్యలను పరిష్కరించ గల సామర్థ్యానికి ఈ డిగ్రీ ఒక అంతర్జాతీయ గుర్తింపు అని అభివర్ణించారు. నిజజీవితంలో ఎదురయ్యే పెద్దసమస్యలు ఎప్పుడూ సిలబస్‌కు వెలుపల ఉంటాయని, వాటిని సంక్లిష్టంగా భావిస్తే ఎప్పటికీ జీవితంలో ఎదగలేమన్నారు. దేశంలో ప్రస్తుతం స్టార్టప్ విప్ల వం ఊపందుకుందని, ఐఐటీ ఢిల్లీ నుంచి ఎందరో ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా ఎదిగారని కొ నియాడారు. ఇప్పుడు 'చిప్స్ నుంచి షిప్స్ వరకు' ప్రతీది దేశంలో యువత చేతుల మీ దుగా తయారవుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. పరిశోధనా రంగాన్ని బలోపేతం చేసేందుకు కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా 'అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్', 'ప్రైమ్ మినిస్టర్స్ రీసెర్చ్‌ఫెలోషిప్' పథకాలను అమ లు చేస్తున్నదని వివరించారు. 'వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్' డ్రైవ్ ద్వారా చిన్న పట్టణాల్లోని విద్యార్థులకు సైతం అంతర్జాతీయ పరిశోధనా పత్రాలు ఉచితంగా అందుబాటులోకి వస్తున్నాయని వెల్లడించారు.

# తెలంగాణ ఉద్యమ స్థాయిలో జల పోరాటం వస్తుంది

(మొదటిపేజీ తరువాయి)



పక్క రాష్ట్రం నీళ్లు ఎత్తుతుంటే సీఎం పట్టించుకోవడం లేదు. నగరంలోని పారిశ్రామిక ప్రాంతాల్లోని భూములను బహుళ వినియోగ జోన్లుగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకొచ్చిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్(హిల్ట్) పాలసీపై సెప్టెంబరులో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం. 10వేల ఎకరాల పారిశ్రామిక భూముల విషయంలో రేవంత్‌రెడ్డి చేస్తున్న రూ.5లక్షల కోట్ల కుంభకోణంపై రాష్ట్ర ప్రజలను జాగృతం చేస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.వేల కోట్ల సొమ్మును దండుకునేందుకు హిల్ట్ పాలసీని తెచ్చింది. భారాస అధికారంలోకి రాగానే ఈ పాలసీని రద్దు చేస్తాం. హిల్ట్‌కు సంబంధించి పారిశ్రామికవాడల అసోసియేషన్లకు లేఖలు రాస్తాం. ఈ పాలసీ కింద ఎవరైనా డబ్బులు చెల్లిస్తే నష్టపోతారు" అని కేటీఆర్ వెల్లడించారు. "క్షుద్రపూజలంటూ కాంగ్రెస్ పార్టీ క్షుద్ర రాజకీయాలు చేస్తోంది. హరీశ్‌రావు గుడికి పోతే తప్పా? ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయవచ్చా? 24 గంటలు కరెంట్ ఇవ్వడం లేదు. ప్రతిరోజు కనీసం ఐదారు సార్లు కోతలుంటున్నాయి. కోర్టులు చెప్పినా.. హైడ్రా విషయంలో రేవంత్‌రెడ్డి అనుసరిస్తున్న వైఖరిని ప్రజాస్వామికవాదులు గుర్తించాలి. హైడ్రా ద్వారా పేదలను కొట్టి పొందిన 2,500 ఎకరాల భూమిని పెద్దలకు దోచిపెడుతున్నారు. భూములు, ప్రజల ఆస్తులను సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిషేధిత జాబితాలో పెట్టి దోచుకుంటున్నారు. కేవలం 16లక్షల ఎకరాల భూములు నిషేధిత జాబితాలో ఉంటే దాన్ని 1.20 కోట్ల ఎకరాలకు చేర్చి భూకబ్జా బ్లాక్ మెయిలింగ్ దందాకు ప్రభుత్వం తెరలేపింది. చివరకు మూసీ, గ్రేహౌండ్స్ భూములనూ వదలడం లేదు. ఎల్ఆర్‌ఎస్ భూములను ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తామని చెప్పిన కాంగ్రెస్, ఇప్పుడు ప్రజల నుంచి భారీగా ఫీజులు వసూలు చేస్తోంది" అంటూ కేటీఆర్ మండిపడ్డారు.

### యూఏఈలో బతుకమ్మ సంబరాలకు కేటీఆర్‌కు ఆహ్వానం

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ)లో నిర్వహించనున్న బతుకమ్మ సంబరాలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఆహ్వానం అందింది. ఈ మేరకు ఎమిరేట్స్ తెలంగాణ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఈటీసీఏ-యూఏఈ) ప్రతినిధులు హైదరాబాద్ నందినగర్‌లోని కేటీఆర్ నివాసంలో శనివారం ఆయనను కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను కేటీఆర్ చేతుల మీదుగా విడుదల చేశారు.

# గుడుంబా, బెల్ట్‌షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- మండల ప్రజల డిమాండ్ –

అక్రమ మద్యం విక్రయాలను అరికట్టాలని విజ్ఞప్తి.

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి )ఆగస్టు 8**




గార్ల. మండలంలోగుడుంబా తయారీ, అక్రమ మద్యం విక్రయాలు, బెల్ట్‌షాపుల నిర్వహణపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో అనధికారికంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అక్రమ మద్యం వ్యాపారాన్ని అరికట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. గుడుంబా తయారీ, విక్రయాల వల్ల ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, కుటుంబాల్లో గొడవలు, ఆరోగ్య సమస్యలు పెరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలు, నివాస ప్రాంతాల సమీపంలో అనధికారికంగా మద్యం విక్రయాలు జరిగితే యువతపై కూడా ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న బెల్ట్‌షాపులను గుర్తించి మూసివేయడంతో పాటు, గుడుంబా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమ మద్యం తయారీకి ఉపయోగిస్తున్న ముడిసరుకు, నిల్వలు, విక్రయ కేంద్రాలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచే విధంగా ఫిర్యాదు వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని కోరుతున్నారు. సంబంధిత ఎక్సైజ్, పోలీస్ అధికారులు మండలంలోని గ్రామాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి గుడుంబా, బెల్ట్‌షాపులపై సంబంధిత ఉన్నతాధికారులుకఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ మద్యం విక్రయాలు పూర్తిగా నియంత్రించి గ్రామాల్లో ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని కోరుతున్నారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో సౌకర్యాలు, సమయపాలన మెరుగుపరచాలి.

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి )ఆగస్టు 8**




గార్ల. స్థానిక మండల కేంద్రంలోనికమ్యూనిటీ హెల్త్ సెంటర్(ఎష్ట్రఎ)లో సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలి. మండల ప్రజలు కోరుతున్నారు. సిబ్బంది విధులకు హాజరు, డ్యూటీ సమయాలు, సంబంధిత సిబ్బంది వివరాలను ప్రజలకు స్పష్టంగా తెలిసేలా బ్లాక్‌బోర్డుపై ప్రదర్శించాలి,రోగులకు అందించే ఆహార మెనూను ఖచ్చితంగా అమలు చేయాలి. నిర్ణయించిన మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందుతున్నదా లేదా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి. మండల ప్రజలు కోరుతున్నారుఅలాగే, ఆసుపత్రిలో జనరేటర్ సౌకర్యం లేకపోవడం వల్ల విద్యుత్ అంతరాయాల సమయంలో రోగులు, వారి బంధువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా తక్షణమే జనరేటర్ ఏర్పాటు చేయాలి. అని రోగుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమయపాలన, ఆహార నాణ్యత, విద్యుత్ బ్యాకప్ వంటి అంశాలపై సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి. కోరుకున్న మండల ప్రజలు.



# దళిత మహిళ పై అత్యాచార యత్నానికి పాల్పడిన దుండుగుడిని వెంటనే అరెస్టు చేయాలి

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగష్టు 8**

గొల్లపెల్లి మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన వివాహిత దళిత మహిళ పై ఈ నెల 3 వతేదిన అత్యాచార యత్నానికి పాల్పడిన రంగు చందు అనే దుండుగుని వెంటనే అరెస్టు చేయాలని ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాయితి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం ఆయన జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహశీల్ చౌరస్తాలో బాధిత కుటుంబ సభ్యులు, ఎస్సీ సంఘాల తో కలిసి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నేటికి దళితుల పట్ల అనేక రకాల వివక్ష కొనసాగుతుందని వీటిని నివారించడంలో ప్రభుత్వాలు విఫలమైనాయని ఆవేదన వ్యక్తం చేశారు దళితులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్ల నే ఇలాంటి చర్యలు పునరావృతం అవుతున్నాయి న్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి భాధిత మహిళ కుటుంబానికి రక్షణ కల్పించి దుండుగుడిని వెంటనే అరెస్టు చేసి న్యాయం చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు లేని పక్షంలో ఆందోళన తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్సి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మెట్టు దాస్ వివిధ సంఘాల నాయకులు బెజ్జంకి సతీష్ , శేఖర్, సందేశ్ ,పంగ రాజు కుమార్,కంటె భూపతి, కల్లూరి మనోహర్,కొత్తూరి గణేష్ పాల్గొన్నారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ ఉద్యమకారులు

**నర్సంపేట టౌన్ ఆగస్టు 8 ప్రజాతీర్పు**



వరంగల్ జిల్లా నర్సంపేట నల్లబెల్లి మండలంలో మాజీ శాసనసభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలతో నివాళు లర్పించి సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని భార్యా పిల్లలను పరామర్శించిన దుగ్గొండి మండలంలోని చలపర్తి. జన్ను టీవీ న్యూస్ పౌండర్ ఏ 7 రిపోర్టర్ ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనోధైర్యాన్ని అందించినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ఎంపీలు ఎమ్మెల్యేలు మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసి హక్కుల రక్షణకై ఉద్యమించండి

- ఆదివాసి చట్టాలను రక్షించుకునే వరకు పోరాటం చేద్దాశీ
- ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం తెలంగాణ రాష్ట్ర నాయకులు జీ సక్రు.

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) ఆగస్టు 8**




గార్ల. ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం ఏఐటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం స్థానిక మండల పరిధి చిన్న కిష్టాపురం ఎస్టి కాలనీలో నాటు కూలీల వద్ద ప్రపంచ ఆదివాసుల దినోత్సవంఆగస్టు 9న జరుగు సందర్భంగా ప్రచారం నిర్వహించారుఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం తెలంగాణ రాష్ట్ర నాయకులు జీ సక్రు మాట్లాడుతూ.దేశంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండు ప్రభుత్వాలు కూడా ఆదివాసి చట్టాలను హక్కులను ఉల్లంఘిస్తూ ఉన్నాయని ఈ హక్కులను ఈ చట్టాలను అమలుపై ఉద్యమించాల్సిన అవసరం నేడు ఉందని జీ సక్రు అన్నారు.ఆదివాసి చట్టాలు ఉన్నప్పటికీ షెడ్యూల్ 5 లో ఆదివాసుల భూములకు రక్షణ కవచంగా ఉన్న వన్ ఆఫ్ సెవెంటీ పేసా అలాగే 2006 అటవీ హక్కుల చట్టం ఉన్నప్పటికీ ఆదివాసుల పై దాడులు చేస్తూ భయభ్రాంతులను చేసి అడవుల నుండి ఆదివాసులను ఎల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు.ఒకవైపు 2022 నూతన అటవీ నియమాలను ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం ఆదివాసి ప్రాంతాలు పోడు రైతు సాగుదారులకు అననిత్యం ఫారెస్ట్ వారితో పోలీసు యంత్రాంగంతో ఆదివాసి వారిపై దాడులు కొనసాగిస్తున్నారని. అందుకనే షెడ్యూల్ ప్రాంతం బడా పెట్టుబడిదారులకు బడా కార్పొరేట్ సంస్థలకు దార దత్తం చేయాలని దృఢ సంకల్పంతో మోడీ విధానాలు కొనసాగుతున్నాయని రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం మీనా హింపేం కాదు ఈ రెండు ప్రభుత్వాలు కూడా ఆదివాసి ప్రజలను వంచించడం వంచన కు గురిచేయడం నయా దోపిడికి పూనుకుంటుంది. నాటి బిరుసముండా కొమరం భీం లాంటి వీర యోధుల స్ఫూర్తి ద్వారా ఆదివాసి చట్టాలను రక్షించుకునే వరకు పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఆగస్టు 9న మహబూబాబాద్ జిల్లా కేంద్రంతో పాటు గ్రామ గ్రామాల్లో జరిగే ప్రపంచ ఆదివాసుల దినోత్సవం జరపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మ, ధనమ్మ,లక్ష్మి, కాంతమ్మ, పి పద్మ, రంగమ్మ, చిలకమ్మా తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

- టేకులపల్లి ఎంపీడీఓ కొండపల్లి శ్రీదేవి

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) ఆగస్టు 08**



టేకులపల్లి :వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, నేత కార్మికులు మరియు ఫైలేరియా వ్యాధిగ్రస్తులు పింఛను కొరకు దరఖాస్తు చేసుకోవాలని శనివారం టేకులపల్లి ఎంపీడీఓ కొండపల్లి శ్రీదేవి విలేకరులకు తెలిపారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.పింఛన్ల అర్హతలు మరియు ధృవీకరణ పత్రాలువితంతు పింఛనులి: 18 సంవత్సరాలు నిండి ఉండాలి. భర్త మరణ ధృవీకరణ పత్రం మరియు రూ. 1,50,000 లోపు ఆదాయ ధృవీకరణ పత్రం అవసరం. ఒంటరి మహిళ పింఛను18 సంవత్సరాలు నిండి ఉండాలి. విడాకుల పత్రం, ఎం ఆర్ ఓ ధృవీకరణ పత్రం మరియు రూ. 1,50,000 లోపు ఆదాయ ధృవీకరణ పత్రం ఉండాలి.వికలాంగుల పింఛను వయసుతో సంబంధం లేదు. 40% డిసేబిలిటీ, చెవిటి వారికి 50% అంగవైకల్యం ఉన్నవారు అర్హులు. గీత కార్మికుల పింఛను 50 సంవత్సరాల వయస్సు, గీత కార్మిక సొసైటీ సర్టిఫికేట్ ఉండాలి.చేనేత కార్మికుల పింఛనులి: 50 సంవత్సరాల వయస్సు, హ్యాండ్‌లూమ్ డిపార్ట్‌మెంట్ సర్టిఫికేట్ ఉండాలి. దరఖాస్తుకుముఖ్యనిబంధనలు ఆదాయ పరిమితిలి: సంవత్సర ఆదాయం రూ. 1,50,000 మించకూడదు.భూమి పరిమితి మెరక భూమి 7.5 ఎకరాలకు మించకూడదు.దరఖాస్తు విధానంసంబంధిత పంచాయతీ కార్యదర్శిని సంప్రదించాలి. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి ద్వారా ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తవుతుంది.మంజూరులిఆన్‌లైన్ దరఖాస్తు తర్వాత ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి, అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేస్తారు. ప్రస్తుతం వృద్ధాప్య పెన్షన్ల మంజూరు లేదనిఎంపీడీఓ స్పష్టం చేశారు. అర్హులైన లబ్ధిదారులు సందేహాల కోసం స్థానిక పంచాయతీ కార్యదర్శిని లేదా మండల పరిషత్ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆమె సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సంక్షేమ పథకాన్ని ప్రతీ అర్హుడూ వినియోగించుకోవాలని కోరారు.

# ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ వీరుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నకు ఉద్యమాభివందనాలు

**నర్సంపేట టౌన్ ఆగస్టు 8 ప్రజా తీర్పు**



మలిదశ తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసి అసువులు బాసిన పెద్ది సుదర్శన్ రెడ్డి కి నర్సంపేట ముదిరాజ్ సంఘం నేతలతో కలిసి నివాళులర్పించినారు దివంగత ఉద్యమ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి తొమ్మిదో రోజు పురస్కరించుకొని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలకు జరుగుతున్నటువంటి అన్యాయాలను అరికట్టడంలో మరియు నీళ్లు నియామకాలు సాధించాలంటే ప్రత్యేక రాష్ట్రమే ధ్యేయంగా జరుగుతున్న ఉద్యమంలో ఓరుగల్లు జిల్లాను ముందంజలో ఉంచినటువంటి ఉద్యమ నేత పెద్ది. ఆశించిన స్థాయి నుండి శాసించే స్థాయికి తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిన నాయకుడు పెద్దన్న అలాంటి నేత దూరమవడం నియోజకవర్గ ప్రజలశీదరికీ నష్టమే ముదిరాజ్ విభాగం ఎన్ ఆర్ ఐ ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షులు శానబోయిన రాజకుమార్ అన్నారు ఇట్టి కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సీనియర్ నాయకులు పెండ్యాల యాదగిరి ముదిరాజ్ ముత్యాల స్వామి పాండవుల లడ్డు రాజేశ్వర్ వై రాజు రమేష్ జమాల్ దండు చిరంజీవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు




# జైల్ బరోను జయప్రదం చేయండి

సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం )పిలుపు

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు) ఆగస్టు 08**

టేకులపల్లి :కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన వ్యవసాయ విధానాలను సుమారు 32 దేశాలతో చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని డిమాండ్ చేస్తూ సంయుక్తా కిసాన్ మోర్చా( ఎస్ కే యం) ఇచ్చిన పిలుపులో భాగంగా ఆగస్టు 10వ తారీఖున జరుగు జైల్ బరో కార్యక్రమమును జయప్రదం చేయాలని కోరుతూ శనివారం టేకులపల్లి లో సంయుక్త కిసాన్ మోర్చా సమావేశం గుగులోత్ రామచంద్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు కల్తి వెంకటేశ్వర్లు, బానోత్ ఉక్లా, గుగులోత్ రామచందర్, కడుదుల వీరన్న లు మాట్లాడుతూ ధనిక దేశాలైన అమెరికా న్యూజిలాండ్ తదితర 32 దేశాల నుండి మన భారత దేశం పంట సున్నా శాతం సుంకం తో దిగుమతి చేసుకోవడం మూలాన భారత వ్యవసాయ రంగం తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటుందని దీనితో భారత రైతాంగం కుదేలవుతుందని అన్నారు కావున స్వేచ్ఛ వాణిజ్యం పేరుతో భారతదేశం చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకొని దేశ వ్యవసాయ రంగాన్ని కాపాడాలని కోరుతూ ఆగస్టు 10న జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని రైతాంగం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుకూలీ సంగం (ఏ ఐ కె యం ఎస్) మండల అధ్యక్ష కార్యదర్శులు గుగులోత్ రామచంద్, భూక్య హర్ష్య,మాజీ సర్పంచ్ భూక్యా కీర్య, అనంతోజు చంద్రాచారి, నెల్లూరి నాగేశ్వరరావు, కోడెం రవి, రంగారావు తదితరులు పాల్గొన్నారు.




# అల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా బోనాల వేడుకలు

**రామడుగు, ఆగస్టు 08 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోని అల్ఫోర్స్ పాఠశాలలో బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అమ్మవారు, పోతరాజు వేషధారణలతో ఆకట్టుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ముఖ్యంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నరేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడం అవసరమన్నారు. విద్యార్థులు చదువుతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ ప్రగతిలో ఘనంగా ఇన్వెస్టిచర్ సెరిమనీ, బోనాల వేడుకలు

**రామడుగు, ఆగస్టు 08 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



రామడుగు మండలం గోపాల్‌రావుపేట గ్రామంలోని శ్రీ ప్రగతి పాఠశాలలో ఇన్వెస్టిచర్ సెరిమనీతో పాటు బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏ డే ఆఫ్ లీడర్షిప్ అనే సందేశంతో నిర్వహించిన ఇన్వెస్టిచర్ సెరిమనీలో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యత, క్రమశిక్షణ, సేవాభావాన్ని పెంపొందించేలా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ బాయ్, హెడ్ గర్ల్, స్పోర్ట్స్ హెడ్, కల్చరల్ హెడ్ తదితర వివిధ విభాగాలకు మొత్తం 12 మంది విద్యార్థులను నాయకులుగా ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులకు బ్యాడ్జ్‌లు, సాష్‌లు అందజేసి వారి బాధ్యతలను అధికారికంగా అప్పగించారు. విద్యార్థులు తమకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తామని ప్రతిజ్ఞ చేశారు. నాయకత్వం అంటే అధికారం కాదని, బాధ్యత అని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాధాకృష్ణ, అడ్మినిస్ట్రేటివ్ ప్రిన్సిపాల్ మునిందర్, అకాడమిక్ ప్రిన్సిపాల్ మనస్విని, డైరెక్టర్లు, ఇన్‌చార్జ్‌లు, ఉపాధ్యాయులు, హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో బోనాల వేడుకలను వైభవంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. తొమ్మిది మంది విద్యార్థులు అమ్మవారి ప్రత్యేక వేషధారణలో, మరికొందరు పోతురాజు వేషధారణలో చేసిన ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించేలా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# అరుణోదయలో ఘనంగా 'ఐగ్నైట్-26'.. జూనియర్లకు సీనియర్ల వెల్‌కమ్ పార్టీ





- ఫోన్లకు దూరంగా ఉండి కెరీర్‌పై దృష్టి పెట్టాలి : ట్రస్మా పట్టణ అధ్యక్షుడు ఎంఏ భారి
- యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు.. బాధ్యతాయుతంగా మెలగాలి : కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్

**కోరుట్ల, ఆగస్టు 8 (ప్రజాతీర్పు)**

కోరుట్ల పట్టణంలోని పోతని భూమయ్య గార్డెన్స్‌లో శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు 'ఐగ్నిట్--26' పేరుతో వెల్‌కమ్ పార్టీని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రస్మా పట్టణ అధ్యక్షుడు, కేరళ హైస్కూల్ కరస్పాండెంట్ ఎంఏ భారి, మాస్ట్రో విద్యాసంస్థల చైర్మన్ ఆకుల రాజేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఏ భారి మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉంటూ తమ కెరీర్‌పై దృష్టి సారించాలని సూచించారు. ఆకుల రాజేష్ మాట్లాడుతూ తాను కూడా అరుణోదయ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థినేనని తెలిపారు. 1994లో స్థాపించబడిన అరుణోదయ డిగ్రీ కళాశాల గత 32 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుండటం అభినందనీయమన్నారు. కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నేటి యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని అన్నారు. ప్రతి యువకుడు దేశం పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పోతని నవీన్ కుమార్, డైరెక్టర్లు రాజేంద్రప్రసాద్, కొత్త రాజు, లక్ష్మీ భవాని తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీమంత్రి జీవన్ రెడ్డి పరామర్శ



**ఎండపల్లి, ఆగస్టు 08 (ప్రజాతీర్పు)**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం లోని గుల్లకోట గ్రామానికి చెందిన భారాస పార్టీ నాయకులు కల్వల గంగాధర్ రావు మాతృమూర్తి కల్వల సత్యవతి గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో పరమపదించగా, వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. జీవన్ రెడ్డి వెంట మండల పార్టీ నాయకులు సింహాచలం జగన్, గుండాటి జితేందర్ రెడ్డి, మారం జలంధర్ రెడ్డి, ఎండి రియాజ్, ఏలేటి కృష్ణారెడ్డి, ద్యావ మహిపాల్ రెడ్డి, చుక్క శంకర్ రావు, పడిదం నారాయణ,జల్లెల్ల కనకయ్య యాదవ్, పొన్నం తిరుపతి, గొల్లపల్లి రాజు, భూసారపు రమేష్, గోనె మల్లేశం, నవీన్ లతోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలలో మెరిసిన గీతాంజలి విద్యార్థి

**నర్సంపేట టౌన్ ఆగస్టు 8 ప్రజాతీర్పు**



తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థి వెండి పతకం సాధించింది. గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు లక్ష్యం విద్యార్థులను అన్ని రంగాలలో ప్రోత్సహించి వారి ప్రతిభా పాటవాలను బయటికి తీసుకువచ్చేందుకు ఆయన నిరంతరం కృషి చేస్తూనే ఉంటారు అందుకు నిదర్శనంగా నిన్న 7- 8 -2026 న నిర్వహించిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొన్న గీతాంజలి విద్యార్థి అండర్ సిక్స్ ఇయర్స్ విభాగంలో 150 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని మన వరంగల్ జిల్లాకు వెండి పథకాన్ని సాధించింది. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఎంతో నిగూఢమైన ప్రజ్ఞ దాగుతుందని దానిని గుర్తించి వారికి సరైన దిశను నిర్దేశిస్తే ఇలాంటి ఫలితాలు వస్తాయన్నారు, రాష్ట్రస్థాయి పరుగు పందెంలో పాల్గొని వెండి పతకం సాధించిన విద్యార్థి డి సాన్విత కు వారి తల్లిదండ్రుల సమక్షంలో పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపారు. ఇలాగే కష్టించి దేశానికి పథకం తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడిన పాఠశాల ప్రిన్సిపల్ ఎన్ రాజేష్ విద్యార్థులకు ఉన్న అవకాశాలు వారు సద్వినియోగం చేసుకోవడం వారి చేతుల్లోనే ఉందని వజ్రానికి ఉన్న విలువ తెలియాలంటే దానిని సాన పెట్టాలని అదేవిధంగా విద్యార్థులను సాన బెట్టి చక్కదిద్దాలంటే ఎంతో శిక్షణ అవసరమని దానిని గుర్తించి శిక్షణను ఇప్పించి న తల్లిదండ్రులను వారి ప్రోత్సాహాన్ని ఆయన అభినందించారు. ఇకముందు కూడా ఇలాంటి ఎన్నో ఘనవిజయాలు సాధించాలని విద్యార్థికి తెలిపారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి విద్యార్థులను పోటీలకు సిద్ధం చేయడమే కాకుండా వారిని విజయతీరాలకు చేర్చి పాఠశాల పేరు రాష్ట్రవ్యాప్తంగా ఇనుమడింపజేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు ఓ మహేష్ ని అభినందించారు ఇంతటి విజయాన్ని సాధించిన చిన్నారి సాన్వితకు ఆశీస్సులు అందించారు.

## నారాయణపూర్ రిజర్వాయర్‌కు మహర్దశ

- అభివృద్ధి పనులకు రూ.20 కోట్లు మంజూరు
- నిర్వాసితుల పరిహారానికి ఇప్పటికే రూ.23.50 కోట్లు
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషితో నిధుల విడుదల

**రామడుగు/గంగాధర, ఆగస్టు08 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో భాగమైన గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్‌కు మహర్దశ పట్టింది. రిజర్వాయర్ అభివృద్ధి పనులతో పాటు గ్రావిటీ కాలువల పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్ల నిధులు మంజూరు చేసింది. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి నారాయణపూర్ రిజర్వాయర్ సమస్యలను తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేశారు. మంజూరైన నిధులతో రిజర్వాయర్ కట్ట మరమ్మతులు, బండ్ పటిష్టం, గ్రావిటీ కాలువల నిర్మాణ పనులను చేపట్టనున్నారు. నిధులు విడుదల కావడంతో రిజర్వాయర్ అభివృద్ధి పనులు మరింత వేగవంతం కానున్నాయి. ప్రాజెక్టు పూర్తయితే చొప్పదండి నియోజకవర్గంతో పాటు సమీప నియోజకవర్గాల్లో సుమారు 49,500 ఎకరాలకు ప్రత్యక్షంగా సాగునీరు అందే అవకాశం ఉంది. రిజర్వాయర్‌లో నిల్వ ఉండే నీటి ద్వారా భూగర్భ జలాలు పెరిగి మరో లక్ష ఎకరాలకు సాగునీటి ప్రయోజనం కలిగే అవకాశం ఉందని అధికారులు, ప్రజాప్రతినిధులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా నారాయణపూర్ రిజర్వాయర్ కట్ట కింద ముంపునకు గురవుతున్న ఇళ్లు, భూములకు పరిహారం అందించేందుకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇప్పటికే రూ.23.50 కోట్ల నిధులు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. నారాయణపూర్ నిర్వాసితులకు పరిహారం అందించేందుకు రూ.23.50 కోట్లు, రిజర్వాయర్ కట్ట అభివృద్ధి, బండ్ పటిష్టం, గ్రావిటీ కాలువల పూర్తికి మరో రూ.20 కోట్లు మంజూరు చేయించినట్లు చెప్పారు. నారాయణపూర్ రిజర్వాయర్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## జార్ఖండ్‌లో ఉధృతంగా విద్యార్థుల నిరసనలు

నియామక పరీక్షల్లో ప్రశ్నపత్రాలు లీక్ అయ్యాయన్న ఆరోపణలపై జరుగుతున్న భారీ ఆందోళన నేపథ్యంలో జార్ఖండ్ ప్రభుత్వం శనివారం వివిధ సంస్థలతో చర్చలు జరిపింది. అయితే, తమ డిమాండ్లన్నీ నెరవేరే వరకు ఆందోళన కొనసాగిస్తామని విద్యార్థులు నిర్ణయించింది. ఈ సమస్యపై నిరాహార దీక్షను ఏడవ రోజు కొనసాగిస్తున్న జేఎల్‌కేఎం నాయకుడు దేవేంద్రనాథ్ మహతో నేతృత్వంలోని నిరసనకారుల బృందంతో రాష్ట్ర మంత్రులు కూడా సభ్యులుగా ఉన్న ఐదుగురు సభ్యుల ప్రభుత్వ కమిటీ శుక్రవారం రాత్రి కూడా చర్చలు జరిపింది. నిరసన తెలుపుతున్న విద్యార్థుల డిమాండ్లు న్యాయమైనవి. వీటిని ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ దృష్టికి తీసుకెళ్తాము అని వరుస సమావేశాల అనంతరం రాష్ట్ర మంత్రి సంజయ్ ప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు.

## అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి 108 సిబ్బంది అత్యవసర చికిత్స

- సిబ్బంది ఈ ఎం టి రవి, పైలట్ రాజు చొరవతో ప్రాణాపాయం నుంచి బయటపడిన కుమారస్వామి

**నర్సంపేట టౌన్ ఆగస్టు 8 ప్రజా తీర్పు**



గురిజాల గ్రామానికి చెందిన కుమారస్వామి అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన 108 సిబ్బంది ఈఎంటీ పాలడుగుల రవి, పైలట్ చల్ల రాజు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అపస్మారక స్థితిలో ఉన్న కుమారస్వామిని పరీక్షించిన ఈఎంటీ రవి, రక్తంలో గ్లూకోజ్ స్థాయి తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో వెంటనే ఐ25 డెక్స్ట్రోజ్‌ను ×ఎ ద్వారా అందించారు. చికిత్స అనంతరం కుమారస్వామి అపస్మారక స్థితి నుంచి స్పృహలోకి వచ్చారు. అనంతరం 108 అంబులెన్స్ సిబ్బంది కుమారస్వామిని సమీపంలోని ఆసుపత్రికి తరలించి వైద్యుల పర్యవేక్షణలో చేర్పించారు. అత్యవసర సమయంలో వెంటనే స్పందించి ప్రాణాపాయ పరిస్థితి నుంచి బయటపడేందుకు సహాయపడిన 108 సిబ్బంది ఈఎంటీ పాలడుగుల రవి, పైలట్ చల్ల రాజును కుటుంబ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది అభినందించారు.

## పేద ప్రజలకు వైద్య సేవలు అందించడమే నా ఏకైక లక్ష్యం.. బొంగునూరి కిషోర్ రెడ్డి

**గాజులరామారం, ఆగస్టు 08 (ప్రజా తీర్పు)**



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 278 గాజులరామారం డివిజన్లో బి కే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 55 వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రోటోకాల్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బి కే ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు బొంగునూరి కిషోర్ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాలను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. గాజులరామారం పరిసర ప్రాంతాల ప్రజలు ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గంట శివ రెడ్డి, కిషోర్, దేగల సతీష్ బాబు, శ్రీధర్ రెడ్డి, కావలి గణేష్, సాధు యాదవ్,నవీన్ రెడ్డి, , నర్సింహారెడ్డి, రంజిత్ రెడ్డి, జగదీష్, సురేష్, నరేష్, సాయి, శ్రీరామ్, ప్రుధ్వి , చైతన్య వెల్ఫేర్ సొసైటీ టీమ్ -- టీమ్ బికెఆర్ సభ్యులు స్థానిక ప్రజలు మరియు నిర్వాహకులు పాల్గొన్నారు.

## బాలాజీలో ఘనంగా బోనాల పండగ



ముఖ్య అతిథిగా పాల్గొన్నా చైర్మన్ డా: రాజేంద్ర ప్రసాద్ రెడ్డి

**నర్సంపేట ఆగస్టు 8 (ప్రజా తీర్పు)**

వరంగల్ జిల్లా :నర్సంపేట పట్టణంలోని బాలాజీ విద్యాసంస్థలో భాగమైన బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ నందు శనివారం రోజున బోనాల పండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమనికి బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా: వనజ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బోనాల జాతర పండగ యొక్క ప్రాధాన్యతను - విద్యార్థులకు వివరించారు. ఆషాడ - మాసంలో తెలంగాణలో బోనాల - జాతరలో ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి జరుపుకోవడం జరుగుతుందన్నారు. అందులో - భాగంగా నేడు బోనాల పండుగ ఏర్పాటు చెయ్యగా విద్యార్థులు - బోనాలు తమ ఇంటి వద్ద తయారు చేసుకుని రావడం తోపాటు మరికొందరు పోతురాజుల వేషధారణలో రావడం తమని ఆకట్టుకున్నారని అన్నారు. బాలాజీ స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలోని అత్యంత పేరు ప్రసిద్ధిగాంచిన పండుగ బోనాల పండుగ ఈ బోనాల పండుగ ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో బోనలు తమ ఇంటి వద్ద నుండి తయారు చేసుకుని ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు నైవేద్యం సమర్పిస్తారు. సకాలంలో వర్షాలు పడి సిరిసంపదలు తమ చేతికి అందాలని బోనాల పండుగ జరుపుకుంటారు. ఈ బోనాల జాతర రాష్ట్రవ్యాప్తంగా జరుపుకుంటారని విద్యార్థిని విద్యార్థులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్,స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతి, అక్షర స్కూల్ ప్రిన్సిపల్ భవాని, ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'బాస్ స్కామ్'పై బీ కేర్‌ఫుల్

పౌరులకు 14సీ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 8: వివిధ ప్రభుత్వ శాఖల, దర్యాప్తు సంస్థల నుంచి పంపినట్టుగా అనుమానాస్పద ఫైళ్లను పంపి మన వాట్సాప్ ఖాతాలను తమ అదుపులోకి తీసుకుంటున్న సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని హోం శాఖ ఆధ్వర్యంలోని ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (14సీ) పౌరులను హెచ్చరించింది. 'బాస్ స్కామ్'గా పిలిచే ఇటువంటి మోసాలపై నేషనల్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌కి వస్తున్న ఫిర్యాదుల సంఖ్య పెరిగినట్టు తెలిపింది. ముఖ్యంగా ఢిల్లీ, గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్‌లలో ఇవి ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపింది.

## పదిహేను రోజుల క్రితం తప్పిపోయిన దివ్యాంగుడు లభ్యం

- తల్లి ఒడికి చేర్చిన జవహర్ నగర్ పోలీసులు

**(వినోద్, ?జవహర్ నగర్, మేడ్చల్ జిల్లా,ప్రజా తీర్పు) ఆగస్టు 08**

పదిహేను రోజుల క్రితం ఇ ఇంటి నుండి వెళ్ళిపోయి తప్పిపోయిన ఒక దివ్యాంగుడిని జవహర్ నగర్ పోలీసులు చాకచక్యంగా వెతికి పట్టుకుని అతని తల్లిదండ్రుల వద్దకు సురక్షితంగా చేర్చారు.

**ఘటన వివరాలు:**

గత నెల 26వ తేదీ ఆదివారం రోజున అంబేద్కర్ నగర్‌లోని తన నివాసం నుండి బయటకు వెళ్లిన అఖిల్ (24) ఎంతకీ తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు జవహర్ నగర్ పోలీసులను ఆశ్రయించారు. ఈ ఘటనపై పలు వార్తా పత్రికలు, ఛానళ్లలో కథనాలు వెలువడటంతో జవహర్ నగర్ సీఐ సైదులు తక్షణమే స్పందించారు.

**పోలీసుల శ్రమ - 100కు పైగా సీసీ కెమెరాల పరిశీలన:**

తన పేరు, చిరునామా, కనీసం తల్లిదండ్రుల ఫోన్ నంబర్ కూడా చెప్పలేని దీనస్థితిలో ఉన్న దివ్యాంగుడు అఖిల్ కేసును పోలీసులు సవాలుగా తీసుకున్నారు. ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు. అంబేద్కర్ నగర్ నుండి బోయిన్‌పల్లి వరకు ఉన్న సుమారు 100కి పైగా సీసీటీవీ కెమెరాలను జల్లెడ పట్టి,



అఖిల్ ఆ ప్రాంతంలోనే తిరుగుతున్నట్లు ప్రాథమికంగా నిర్ధారించుకున్నారు.

**మున్సిపల్ సిబ్బంది సమయోచిత సమాచారం:**

పోలీసులు గాలింపు చర్యలు చేపడుతూనే, మరోవైపు మున్సిపల్ సిబ్బందిని కూడా అప్రమత్తం చేశారు. ఈ క్రమంలో శనివారం ఉదయం బాలానగర్ ప్రాంతంలో అర్ధనగ్నంగా తిరుగుతున్న ఒక యువకుడిని గమనించిన మున్సిపల్ సిబ్బంది వెంటనే జవహర్ నగర్ పోలీసులకు సమాచారం అందించారు.

**మానవత్వం చాటుకున్న పోలీసులు:**

సమాచారం అందుకున్న వెంటనే సీఐ సైదులు ప్రత్యేక బృందాన్ని బాలానగర్‌కు పంపించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు, అర్ధనగ్నంగా ఉన్న అఖిల్‌కు బట్టలు తొడిగి, సపర్యలు చేసి సురక్షితంగా పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. అనంతరం తల్లిదండ్రులను పిలిపించి అఖిల్‌ను వారికి అప్పగించారు.

**కన్నీటిపర్యంతమైన తల్లిదండ్రులు:**

పదిహేను రోజుల తర్వాత తమ కొడుకు క్షేమంగా తిరిగి రావడంతో ఆ తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తమ బిడ్డను వెతికి పట్టుకోవడంలో శ్రమించిన పోలీస్ ఉన్నతాధికారులకు, సిబ్బందికి, అలాగే వార్తను ప్రజల్లోకి తీసుకెళ్లిన మీడియా ప్రతినిధులకు వారు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# బడిలో బోనాల సందడి!

- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిన విద్యార్థులు
- పోతురాజుల విన్యాసాలతో అలరించిన చిన్నారులు

**శేరిలింగంపల్లి, ఆగస్టు 8 (ప్రజా తీర్పు)**

గోపన్‌పల్లి ఎన్టీఆర్‌నగర్‌లోని నియో శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని విద్యార్థులకు పరిచయం చేస్తూ నిర్వహించిన ఈ వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్, కరస్పాండెంట్ ఉమా, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు పసుపు, కుంకుమ, నైవేద్యాలతో బోనం సిద్ధం చేసి అమ్మవారికి సమర్పించారు. తెలంగాణ పండుగల విశిష్టత, బోనాల పండుగ ప్రాశస్త్యాన్ని విద్యార్థులు తమ ప్రసంగాల ద్వారా వివరించారు. సంప్రదాయ వేషధారణలో పోతురాజులుగా విద్యార్థులు చేసిన విన్యాసాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేసే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం పాఠశాల సిబ్బంది, విద్యార్థులు కలిసి విందులో పాల్గొని బోనాల వేడుకలను ముగించారు.



## పెగడపల్లి మండలంలోని పలు కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

- కడారి తిరుపతి పెగడపల్లి మండల అధ్యక్షుడు

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) ఆగస్టు 08**

రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కుమార్ గారి ఆదేశాల మేరకు పెగడపల్లి మండలంలోని రాజారాంపల్లి గ్రామంలో కోరే రామయ్య,బండారి పోచయ్య, ఇస్లావత్ లాలా నాయక్,పలు కారణాల చేత మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది, అలాగే వారి కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి దృష్టికి తీసుకెళ్లి వారికి ఇందిరమ్మ ఇల్లు కూడా ఇప్పిస్తామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కడారి తిరుపతి మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒరుగల శ్రీనివాస్ సంధి మల్లారెడ్డి పూసాల తిరుపతి రాజరాంపల్లి సర్పంచ్ ఇస్లావత్ రమేష్ నాయక్ ఉప సర్పంచ్ మహేందర్ డైరెక్టర్లు చాట్ల విజయ భాస్కర్ లింగంపల్లి మహేష్ చెట్ల కిషన్ అంజి నాయక్ మాజీ సర్పంచ్ ఇస్లావతు రవి నాయక్ రాజేందర్ రెడ్డి శ్రీను నరేష్ తిరుపతి శేకర్ రాజేష్ నాయక్ స్వామి అశోక్ శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# రామకృష్ణ కళాశాలలో ఘనంగా బోనాల సంబరాలు

**కోరుట్ల, ఆగస్టు 8 (ప్రజాతీర్పు)**

స్థానిక రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని బోనాల సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బిజ్జారపు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని పేర్కొన్నారు. బోనాల పండుగ ప్రాధాన్యత, ఆషాఢ మాసంలో బోనాల వేడుకల వెనుక ఉన్న నేపథ్యాన్ని విద్యార్థినులకు వివరించారు. అనంతరం విద్యార్థినులు, అధ్యాపకులు బోనాలు ఎత్తుకొని త్రిశక్తి మాత ఆలయం వరకు భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా వెళ్లారు. ఆలయంలో అమ్మవారికి బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థుల్లో పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్ గాడిపెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపల్ బిజ్జారపు ప్రవీణ్ కుమార్, అధ్యాపక బృందం, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పీఏసీఎస్ చైర్మన్‌గా కోల రమేష్ బాధ్యతల స్వీకరణ

- నామినేటెడ్ పాలకవర్గంలో 12 మంది సభ్యులు

**రామడుగు, ఆగస్టు 08 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



రామడుగు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్‌గా దేశరాజుపల్లికి చెందిన కోల రమేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ గవర్నర్ పేరుతో వ్యవసాయ, సహకార శాఖ ఏపీ సి, ప్రభుత్వ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటెడ్ విధానంలో నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేసింది. నూతన పాలకవర్గంలో చైర్మన్‌గా కోల రమేష్‌తో పాటు బద్దం లక్ష్మారెడ్డి, తోట రవీందర్, కాడె సుమిత్ర, దుబ్బాసి రామస్వామి, కట్ల శంకరయ్య, నెట్టు కొమురయ్య, పబ్బతి మల్లారెడ్డి, అడేపు రంగయ్య, గంట్ల మహేందర్‌రెడ్డి, పల్లె లత, కడారి రాయుడు, మనుపాటి స్వామి సభ్యులుగా ఉన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం సహకార సంఘాల బలోపేతం, రైతులకు మెరుగైన సేవలు అందించడంలో భాగంగా నామినేటెడ్ విధానంలో ఈ పాలకవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కోల రమేష్ మాట్లాడుతూ రామడుగు పీఏసీఎస్ పరిధిలోని రైతులకు అందుబాటులో ఉండి, వారికి అవసరమైన సహకార సేవలను మరింత మెరుగ్గా అందించేందుకు కృషి చేస్తానన్నారు. రైతుల సంక్షేమం, పీఏసీఎస్ అభివృద్ధికి పాలకవర్గ సభ్యులందరినీ సమన్వయం చేసుకుని పనిచేస్తానని తెలిపారు. తనను పీఏసీఎస్ చైర్మన్‌గా నియమించేందుకు కృషి చేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డిలకు కోల రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

- అరాచకాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాటం చేస్తాం:
- మాల సంఘం నాయకులు

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల) ఆగస్టు 08**



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం గుంజపడుగు గ్రామంలో జరిగిన ఘటనపై గ్రామ,మండల,జిల్లా మాల సంఘం నాయకులు బాధితురాలు,ఆమె కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని,వారికి ఎలాంటి భయాందోళనలు కలగకుండా ధైర్యం కల్పిస్తామని పేర్కొన్నారు. బాధిత కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేసే చర్యలను సహించబోమని నాయకులు స్పష్టం చేశారు. అరాచకాలకు వ్యతిరేకంగా గ్రామ,మండల,జిల్లా స్థాయిలో ఐక్యంగా పోరాటం చేస్తామని తెలిపారు. బాధితురాలికి న్యాయం జరిగే వరకు ఆమె కుటుంబానికి అండగా నిలుస్తామని పేర్కొన్నారు. ఈ ఘటనలో నిందితుడిపై ఇప్పటికే కేసు నమోదు చేసిన నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి,దర్యాప్తును వేగవంతం చేయాలని మాల సంఘం నాయకులు కోరారు. నిందితుడిని చట్టప్రకారం వెంటనే అరెస్టు చేసి,బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితురాలు,ఆమె కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరారు. ఈ కార్యక్రమం.. జిల్లా మాల సంఘం నాయకులు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఈసీ మెంబర్ నల్ల శ్యాం,మాల సంఘాల మండల జేఏసీ కన్వీనర్ కడారి రమేష్,జిల్లా ఉపాధ్యక్షుడు జనుప వెంకటేష్,మండల అధ్యక్షుడు పొనగంటి రాజారత్నం,మాజీ అధ్యక్షుడు మ్యాధరి రమేష్ మండల ఉపాధ్యక్షుడు బుపతి,సలాహదారులు జనుప లచ్చన్న,గ్రామ మాలపెద్దలు తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేట్ స్కూళ్ల ఫీజులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి జేకే డిమాండ్.

**జమ్మికుంట, ఆగస్టు 08 ప్రజాతీర్పు**



ప్రైవేట్ పాఠశాలలు తమ ఫీజుల వివరాలను తప్పనిసరిగా బహిరంగంగా ప్రకటించేలా తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం స్వాగతించదగినదని బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి జేకే అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రుల సమస్యలపై బి ఆర్ ఎస్ వి ఎన్నో సంవత్సరాలుగా కొనసాగిస్తున్న ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటాల ఫలితంగానే ఫీజుల పారదర్శకత దిశగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని తొలి అడుగుగా భావిస్తున్నామని తెలిపారు. అయితే ఫీజుల వివరాలను ప్రకటించడం మాత్రమే సరిపోదని, ప్రైవేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని జేకే డిమాండ్ చేశారు. తల్లిదండ్రులపై అధిక ఆర్థిక భారం పడకుండా తెలంగాణ అసెంబ్లీలో ప్రత్యేక "ఫీజుల నియంత్రణ మరియు క్రమబద్ధీకరణ బిల్లు" ప్రవేశపెట్టి చట్టబద్ధమైన నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. విద్య హక్కు.. వ్యాపారం కాదు అని పేర్కొన్న ఆయన, విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులపై భరించలేని స్థాయిలో ఫీజుల భారం మోపడం అన్యాయమన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల వసూళ్లలో పూర్తి పారదర్శకత ఉండాలని, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫీజుల నియంత్రణకు సంబంధించి బి ఆర్ ఎస్ వి చేస్తున్న సూచనలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, అసెంబ్లీలో బలమైన చట్టాన్ని తీసుకురావాలని జేకే కోరారు. విద్యా రంగంలో పారదర్శకత, జవాబుదారీతనం, సామాజిక న్యాయం కోసం ప్రభుత్వం మరింత ముందుకు రావాలని అన్నారు. దశాబ్దాలుగా సాగుతున్న ప్రజాస్వామ్య పోరాటాలు, సమిష్టి గొంతుకలు, శాంతియుత ఉద్యమాలు ప్రభుత్వాలపై ప్రభావం చూపి అర్థవంతమైన మార్పును తీసుకురాగలవని ఈ పరిణామం మరోసారి నిరూపించిందన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు న్యాయం జరిగే వరకు, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందుబాటులోకి వచ్చే వరకు, అధిక ఫీజుల భారం తగ్గే వరకు తమ పోరాటం కొనసాగుతుందని జేకే స్పష్టం చేశారు.



## ఏక్లాస్‌పూర్ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఘనంగా బోనాల వేడుకలు.. హెడ్‌మాస్టర్ జ్యోతి

**మంథని, ఆగస్టు-08 (ప్రజాతీర్పు)**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న బోనాల ఉత్సవాలను మంథని మండలంలోని ఏక్లాస్‌పూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల హెడ్‌మాస్టర్ జి. జ్యోతి ఆధ్వర్యంలో విద్యార్థులు గ్రామంలోని అమ్మవారి ఆలయానికి బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించారు. బోనాల ఉత్సవాల సందర్భంగా విద్యార్థులు పోతరాజుల వేషధారణలో ఉత్సాహంగా పాల్గొని, కోలాహలంగా ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించడంతో పాటు బోనాల జాతర యొక్క విశిష్టత, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గురించి విద్యార్థులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డు రజిత శ్రీనివాస్, ఎస్ ఎం సి కమిటీ అధ్యక్షులు స్వరూప, పాఠశాల సిబ్బంది సంతోష్ కుమార్, శ్రీనివాస్, రాజశేఖర్, మంజుల, జ్యోతి, అనిత, ఎం రాజశేఖర్, దొమ్మటి రవి, ధనుంజయ్, గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

## అవమానం భరించలేక ఆత్మహత్యాయత్నం.. చికిత్స పొందుతూ మృతి

**జమ్మికుంట, ఆగస్టు 08 ప్రజాతీర్పు**



అల్లుడు, వారి తల్లిదండ్రుల వేధింపులు, అవమానాలు భరించలేక రామిడి సంజీవరెడ్డి (57) అనే వ్యక్తి పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చల్లూరుకు చెందిన రామిడి సంజీవరెడ్డి కూతురు రజితను 2012వ సంవత్సరంలో అదే గ్రామానికి చెందిన లంబు శ్రావణ్ కుమార్ కు ఇచ్చి వివాహం జరిపించారు. వరకట్నం కింద ఎకరన్నర వ్యవసాయ భూమి, ఇతర లాంచనాలు అప్పజెప్పారు. వీరికి ఇద్దరు పిల్లలు జన్మించారు. కాగ గత కొద్ది రోజులుగా శ్రావణ్కుమార్ వేరే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని భార్య రజితను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నట్లు తెలిపారు. కాగ గత నెల 29న చల్లూరులో పంచాయతీ నిర్వహించగా పంచాయతీలో సంజీవరెడ్డిని దుర్భాషలాడుతూ అవమానించినట్లు తెలిపారు. దీంతో తన కూతురు జీవితం వృధా అవుతుందని మనస్థాపం చెందిన ఆయన ఈ నెల 3న ఇంట్లో పురుగుల మందు తాగినట్లు తెలిపారు. వెంటనే 108 వాహనంలో కరీంనగర్ తీసుకెళ్లగా చికిత్స పొందుతూ ఈ నెల 7న సాయంత్రం మృతి చెందినట్లు తెలిపారు. కాగ సంజీవరెడ్డి ఆత్మహత్యకు అల్లుడు శ్రావణ్కుమార్ అతని తల్లిదండ్రులు మణెమ్మ, మల్లారెడ్డిలే కారణమని మృతుని భార్య వెంటకమ్మ ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



## మాస్టర్ మైండ్స్ స్కూల్ లో బోనాల పండగ

- సాంప్రదాయ వస్త్రధారణలో సంస్కృతిని చాటిన చిన్నారులు

**హుస్నాబాద్ ఆగస్టు 08 రవీందర్ ప్రజా తీర్పు**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని మాస్టర్ మైండ్స్ స్కూల్ ఆధ్వర్యంలో శనివారం బోనాల పండుగ సంబరాలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, చిన్నారులు పాల్గొన్నారు. భావితరాలకు తెలంగాణ పండగల ప్రాముఖ్యతను స్పష్టంగా విద్యార్థుల వేషధారణలతో తెలియజేశారు. చిన్నారులు సాంప్రదాయ వస్త్రధారణలో చప్పుళ్లకు నృత్యం చేస్తూ సంస్కృతిని చాటి చెప్పారు. బాలికలు లంగా - ఓణీలు, చీరలు ధరించి తలపై అందంగా అలంకరించిన బోనం కుండలను పసుపు, కుంకుమ, వేపాకులతో పాటు పైన వెలిగించిన దీపాన్ని ఉంచి పట్టుకోగా, అమ్మవారి తమ్ముడిగా భావించే పోతరాజులుగా ప్రత్యేక వేషధారణతో అలంకరించుకున్నారు. డప్పు చప్పుళ్ళు, శివసత్తుల పూనకాలు, జానపద నృత్యాలతో పాఠశాల ప్రాంగణం ప్రతిధ్వనించిపోయింది. అనంతరం అమ్మవారి ఆగమనాన్ని సూచిస్తూ శివసత్తుల పూనకాలతో వేషధారణతో విద్యార్థులు ఊరేగింపుగా వెళ్లారు. ఈ సందర్భంగా మాస్టర్ మైండ్స్ స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ... ఇలాంటి పండగలు స్కూల్ లో జరుపుకోవడం ద్వారా సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయడం తద్వారా వారి మనసుల్లో చిరస్థాయిగా నిలబడతాయన్నారు. అలాగే పండగల ప్రాముఖ్యతను కూడా విద్యార్థులకు తెలియజేసిన వారు అవుతారని చెప్పారు. విద్యార్థులకు చదువుతోపాటు సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా విద్యార్థులకు అందించడంలో మాస్టర్ మైండ్ స్కూల్ యాజమాన్యం ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్, హెచ్ఎం, స్కూల్ ఇన్చార్జి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరెంద జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు అభినందనలు.. ఘనంగా ఆషాఢ గోరింటాకు వేడుకలు

**మంథని, ఆగస్టు-08 (ప్రజాతీర్పు)**

మంథని మండలం ఆరెంద గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల్లో పాఠశాల పట్ల ఆసక్తి, క్రమశిక్షణ, క్రమం తప్పకుండా హాజరయ్యే అలవాటును పెంపొందించే ఉద్దేశంతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. జూలై నెలలో ఒక్కరోజు కూడా గైర్హాజరు కాకుండా క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈదులపల్లి నరసింహారావు అభినందించారు. విద్యార్థుల హాజరును ప్రోత్సహించేందుకు వారికి పెన్నులను బహుమతులుగా అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరై చదువుపై శ్రద్ధ చూపాలని, క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని సూచించారు. క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరైన విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా ఇతర విద్యార్థుల్లోనూ పాఠశాల హాజరుపై ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఆషాఢమాసం సందర్భంగా పాఠశాలలో శనివారం ప్రత్యేకంగా గోరింటాకు వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని సంప్రదాయబద్ధంగా గోరింటాకు పెట్టుకున్నారు. ఆషాఢమాసంలో గోరింటాకు పెట్టుకునే సంప్రదాయం, దాని ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేస్తూ ఈ వేడుకను నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఆనందంగా గడపడంతో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వోడ్నాల సహేందర్, సువార్త, శ్రీవాణి, పద్మజ, మమత, శ్రీలత పాల్గొన్నారు.



# పంటల వైవిధ్యీకరణపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి

- ఎల్‌నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నేపథ్యంలో నీటిని పొదుపుగా వినియోగించాలి
- అధికారులు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 8**



ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగిస్తూ, రైతులకు ఎలాంటి నష్టం కలుగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, నీటిపారుదల శాఖ ఈ.ఈ. శ్రీనివాస్ లతో కలిసి నీటిపారుదల, వ్యవసాయ శాఖల అధికారులతో జిల్లాలో వర్షపాతం పరిస్థితులు, సాగునీటి లభ్యత, పంటల సాగు, పంటల వైవిధ్యీకరణ, రైతుల సమస్యలు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు నిరంతరం విధులలో అప్రమత్తంగా ఉంటూ సాగునీటి వనరులు, కాలువలు తదితర వాటి నిర్వహణను సక్రమంగా చేపట్టాలని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిలో మొదటి ప్రాధాన్యత త్రాగునీటికి ఇవ్వాలని, నీటి వృథాను పూర్తిగా నివారిస్తూ, అందుబాటులో ఉన్న నీటిని అవసరానికి అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా వినియోగించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను ఎంపిక చేసుకునేలా వ్యవసాయ శాఖ అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామస్థాయిలో రైతులను కలిసి పంటల వైవిధ్యీకరణ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని తెలిపారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న పరిస్థితులలో అధిక నీటి అవసరం ఉన్న పంటల సాగు వల్ల కలిగే నష్టాలు, దిగుబడులు తగ్గే అవకాశాలను రైతులకు ముందుగానే వివరించాలని, నీటి వినియోగం తక్కువగా ఉండే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించడంతో పాటు, కూరగాయల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులకు కనీస మద్దతు ధర అందుబాటులో ఉంటుందనే విషయాన్ని తెలియజేస్తూ, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకునేలా రైతులకు మార్గనిర్దేశం చేయాలని, పంటల వైవిధ్యీకరణపై గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించి రైతులను ప్రోత్సహించాలని అన్నారు. ప్రజలకు సంబంధించిన సమస్యలు, వ్యవసాయం, సాగునీటికి సంబంధించి వచ్చే ప్రతికూల వార్తలు, ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించి వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలియజేయాలని, రైతులకు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. నీటి విడుదల, కాలువల నిర్వహణ, పంటల సాగు తదితర అంశాలలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, రైతులకు నష్టం కలుగకుండా శాఖల మధ్య సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా పని చేయాలని, ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్న నేపథ్యంలో నీటి ప్రతి బొట్టును పొదుపుగా వినియోగించాలని, ఎక్కడా నీటి వృథా జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతు ప్రయోజనమే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని తెలిపారు. రాజకీయ ఉద్దేశాలకు రైతులు ప్రభావితం కాకుండా అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని తెలిపారు. ఇటీవల కర్ణమామిడి గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన ఫామ్ పాండ్‌ను రైతులు సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, అధికారులు 24 గంటలు అప్రమత్తంగా ఉండి రైతులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఇప్పటికే నారు పోసిన రైతులకు సాగునీటి ఇబ్బందులు కలుగకుండా కడెం రిజర్వాయర్ నుండి ఆదివారం ఉదయం నీటిని విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 15వ తేదీ నుండి నూతన చేయూత పింఛన్ల జారీ ప్రక్రియ ప్రారంభమవుతుందని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. చేయూత పింఛన్లలో భాగంగా వితంతు పింఛన్, ఒంటరి మహిళల పింఛన్, దివ్యాంగుల పింఛన్, గీత కార్మికుల పింఛన్, చేనేత కార్మికుల పింఛన్, ఫైలేరియా, డయాలసిస్ రోగుల పింఛన్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 15వ తేదీ నుండి నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుందని, సంగారెడ్డిలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభం కానుండగా, మిగిలిన ప్రాంతాలలో స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు నీటి లభ్యత, పంటల సాగు, పంటల వైవిధ్యీకరణ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మార్కెట్ పరిస్థితులు తదితర అంశాలపై అధికారులు నిరంతరం అవగాహన కల్పించాలని, రైతుల నుంచి వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి తక్షణ పరిష్కారం చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీల చైర్మన్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు, వ్యవసాయ, నీటిపారుదల శాఖల అధికారులు, ఎ.ఈ.లు, డి.ఈ.లు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సుందరగిరిలో కులగజ్జి వీడదా?

- బీఎస్పీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్చార్జి బోయిని బాబు

**హుస్నాబాద్ ఆగస్టు 08 రవీందర్ ప్రజా తీర్పు**




భారతీయ సమాజంలో చట్టాలు ఎన్ని ఉన్నప్పటికీ కుల వివక్ష అనేది చెట్ల యొక్క వేర్ల రూపంలో ఇంకా కొనసాగుతూనే ఉందని, ఇదే పరంపర చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో కులగజ్జి రూపంలో ఉంటూ ఎందుకు వీడడం లేదని బీఎస్పీ కరీంనగర్ పార్లమెంటు ఇన్చార్జి బోయిని బాబు ప్రశ్నించారు? సుందరగిరి గ్రామ పంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్ల విధుల కేటాయింపులో చోటుచేసుకున్న అసమానతలపై వివిధ రూపంలో అధికారుల దృష్టి కి తీసుకుపోయినా బాధ్యులైన అధికారుల్లో చలనం రాకపోవడంపై దళిత సంఘాలు, బీఎస్పీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్చార్జి నేత బోయిని బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ... అధికారులు ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తూ బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం వల్లనే పెచ్చు మీరుతోందని, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, ఎంపీడీవోను మ్యానేజ్ చేస్తు బిల్ కలెక్టర్ ఉద్యోగం చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నా ... అధికారులు పక్షపాత ధోరణి అవలంబిస్తున్నారని బోయిని బాబు మండి పడ్డారు .సమాన గ్రేడ్, సమాన వేతనం పొందుతున్న మల్టీపర్పస్ వర్కర్లలో.. ఉన్నత విద్యార్హతలు కలిగిన దళిత సామాజిక వర్గానికి చెందిన సిబ్బందిని ఉద్దేశపూర్వకంగానే( పాకి పనులకు) డ్రెయిన్ల శుభ్రత, పారిశుధ్య పనులకే పరిమితం చేస్తున్నారని అయన ఆరోపించారు. నియమావళి ప్రకారం పంచాయతీలో విధులు నిర్వర్తించేందుకు కార్యదర్శి, బిల్ కలెక్టర్లు అందుబాటులో ఉన్నప్పటికీ, ఇతర సామాజిక వర్గానికి చెందిన ఒక వర్కర్‌కు ప్రత్యేకంగా బిల్ కలెక్టర్ బాధ్యతలు అప్పగించి, పంచాయతీ ఆఫీసులోనే కార్యదర్శి పక్కన కుర్చీ వేసి కూర్చోబెట్టడం వెనుక ఉన్న అసలు మర్మమేంటని ప్రశ్నించారు. చదువుకున్న దళితులను పాకి పనుల కోసం చేతిలో గంప, చీపురు ఇచ్చి రోడ్లపైకి పంపడం.. ఇతరులకు ఆఫీసు కుర్చీలు కట్టబెట్టడం రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కును కాలరాయడమేనని స్పష్టమవుతోందని... ఈ వివక్షను అదీకారులకు తెలియచేసిన మండల ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరుపుతారని భావిస్తే, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అని అన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉంటూ కుల వివక్షను పరోక్షంగా ప్రోత్సహిస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, విద్యార్హతల ఆధారంగా విధుల కేటాయింపులో పారదర్శకత పాటించాలని అయన డిమాండ్ చేశారు.

### ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం... బీఎస్పి హెచ్చరిక

అధికారులు ఇకనైనా ఈ అంశంపై విచారణ జరిపి, మల్టిపుల్ ఉద్యోగులకు సమాన న్యాయం చేయాలని లేనియెడల సంబంధిత అధికారులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేస్తామని న్యాయపరంగా పోరాడుతామని ఈ సందర్భంగా బాబు హెచ్చరించారు. కుల పక్షపాతం, బాధ్యతాయుతమైన ఫిర్యాదులను పట్టించుకోకపోవడం అనేది అధికారుల్లో ఉండడం వల్లనే వారు నిర్లక్ష్యం వహిస్తున్నారని, అలాంటి ఉదాసీనత వహించే అధికారులపై చర్యలు తీసుకునేలాగా పై అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

## ఎలినినో ప్రభావంతో నీటి సంక్షోభం తీవ్రం కానుంది

- వరి సాగు మానుకొని ప్రత్యామ్నాయ పంటలను పండించాలి: జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 8.**



ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో ఎలినినో ప్రభావం మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉందని, ఈ పరిస్థితుల్లో రైతులు వరి సాగును విస్తరించకుండా తక్కువ నీటి అవసరం కలిగిన ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. వాతావరణ అంచనాల ప్రకారం రానున్న రోజుల్లో వర్షపాతం తగ్గడంతో పాటు వర్షాల మధ్య సుదీర్ఘ విరామాలు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. దీనివల్ల చెరువుల్లో నీటి నిల్వలు, భూగర్భ జలాల మట్టాలు గణనీయంగా తగ్గిపోవచ్చని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 1,010 చెరువులు ఉండగా ప్రస్తుతం కేవలం 268 చెరువులు మాత్రమే నిండి ఉన్నాయని, ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలు మొత్తం సాగు అవసరాలను తీర్చేందుకు సరిపోవని వివరించారు. గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో భూగర్భ జలాల మట్టం ఇప్పటికే సగటున 1.12 మీటర్లు తగ్గిందని, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో వర్షపాతం మరింత తగ్గితే భూగర్భ జలాలు ఇంకా దిగజారే అవకాశం ఉందన్నారు.

### తాగునీటికే ప్రాధాన్యత... వరి సాగుపై అప్రమత్తంగా ఉండాలి

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్ఆర్ఎస్పీ)లో అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకు ప్రాధాన్యంగా వినియోగించాల్సిన పరిస్థితి ఏర్పడే అవకాశం ఉన్నందున వరి సాగుకు పూర్తిస్థాయిలో నీటి సరఫరాపై ఆధారపడలేమని కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు ప్రస్తుతం లేదా ఇకపై కొత్తగా వరినాట్లు వేయడం, వరి సాగు విస్తీర్ణాన్ని పెంచడం పూర్తిగా నివారించాలని సూచించారు.

### ప్రత్యామ్నాయ పంటల సాగుతో నీటి వినియోగాన్ని తగ్గించండి

వ్యవసాయ శాఖ సూచించిన కందులు, పెసర, మినుములు, ఆముదం, జొన్న, సజ్జలు, తగిన తేమ ఉన్న ప్రాంతాల్లో మాత్రమే మొక్కజొన్న వంటి తక్కువ నీటి అవసరం కలిగిన ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని కలెక్టర్ కోరారు. ప్రత్యామ్నాయ పంటల ఎంపిక, విత్తనాల లభ్యత, సాంకేతిక సూచనల కోసం రైతులు తమ పరిధిలోని వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కలెక్టర్ ఈ ప్రకటనలో సూచించారు.

## జెడ్ పిహెచ్ఎస్‌లో బోనాల పండుగ సంబరాలు

**చిగురుమామిడి ఆగస్టు 08 రవీందర్ ప్రజా తీర్పు :**

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ ఆవరణంలో ఆషాడ మాస బోనాల పండుగ సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో డప్పు చప్పుళ్లకు నృత్యం చేస్తూ బోనాల పండుగ విశిష్టతను చాటి చెప్పారు. పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ.... ఆషాడ మాసంలో బోనాల పండుగ జరుపుకోవడం మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉండాలని, విద్యార్థులు నాణ్యమైన విద్యను నేర్చుకొని సమాజాబివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సుమలత విద్యార్థులు సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## టీజీఎఫ్ఎస్ఎల్‌లో శాస్త్రీయ అధికారిగా ఎంపికైన హరీష్‌కు ఘన సన్మానం

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) ఆగస్టు 08**

తెలంగాణ పోలీసు శాఖ నేర పరిశోధన విభాగం ఫోరెన్సిక్ ల్యాబ్ లో (టీజీఎఫ్ఎస్ఎల్)లో శాస్త్రీయ అధికారిగా ఎంపికైన గొల్లపల్లి మండలం కేంద్రానికి చెందిన డా. చెవులమద్ది హరీష్‌ను పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అంకం రవి మాట్లాడుతూ నేటి యువత డా. హరీష్‌ను స్ఫూర్తిగా తీసుకుని చదువులో రాణించాలని, నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించే వరకు పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, హరీష్ సాధించిన విజయం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం యూత్ ప్రధాన కార్యదర్శి అంకం సతీష్, ఉపాధ్యక్షులు ఎనగందుల సాయికృష్ణ,పట్టణ సంఘం ప్రధాన కార్యదర్శి చౌటపెల్లి తిరుపతి (బట్టల), సహాయ కార్యదర్శి చౌటపల్లి రఘునందం, చౌటపెల్లి తిరుపతి, ఎల్లె రాజు, యూత్ సభ్యులు అంకం గణేష్, అంకం రాజు, అంకం అరుణ్, చౌటపెల్లి రమేష్, ఆడెపు సంజీవ్, అడ్వకేట్ చిగ్ర దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలి: సుజాతనగర్ ఎంపీడీవో

**సుజాతనగర్, ఆగస్టు 8 (ప్రజా తీర్పు)**




సుజాతనగర్ ఎంపీడీవో కార్యాలయం నుంచి వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, గీత కార్మికులు, నేత కార్మికులు, ఫైలేరియా వ్యాధిగ్రస్తుల పింఛన్ల కోసం దరఖాస్తులు కోరుతున్నట్లు సుజాతనగర్ ఎంపీడీవో తెలిపారు. వితంతు పింఛన్‌కు భర్త మరణ ధ్రువీకరణ పత్రంతో పాటు కుటుంబ వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల్లోపు ఉన్నట్లు ఆదాయ ధ్రువపత్రం సమర్పించాలి. ఒంటరి మహిళలకు 18 సంవత్సరాలు నిండినట్లు వయస్సు ధ్రువపత్రం, ఆదాయ ధ్రువపత్రం అవసరమని తెలిపారు. వికలాంగులు సంబంధిత ధ్రువపత్రాలతో పాటు మండల రెవెన్యూ అధికారి ధ్రువీకరణ, ఆదాయ ధ్రువపత్రం సమర్పించాలన్నారు. గీత, నేత కార్మికులు సంబంధిత శాఖల ధ్రువీకరణ పత్రాలు, ఫైలేరియా వ్యాధిగ్రస్తులు వైద్య ధ్రువపత్రాలు సమర్పించాలని పేర్కొన్నారు. అర్హులైన వారు అవసరమైన అన్ని ధ్రువపత్రాలతో సుజాతనగర్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాలని సుజాతనగర్ ఎంపీడీవో కోరారు.



## థాయిలాండ్ ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన జిల్లా టైక్వాండో ఛాంపియన్స్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 8**

జులై 31 వ తారీకు నుండి ఆగస్టు నాలుగవ తారీకు వరకు థాయిలాండ్ దేశంలోని పటాయ సిటీలో వరల్డ్ టైక్వాండో ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నైన్త్ హీరోస్ ఇంటర్నేషనల్ ఛాంపియన్షిప్ లో మన భారతదేశం తరపున పాల్గొని పథకాలు సాధించిన టైక్వాండో ఛాంపియన్స్.వారి వివరాలు; ప్రమోద్ కుమార్ ప్రధాన్ (సిల్వర్ మెడల్) లాస్య దలాయ్ (బ్రాంజ్ మెడల్), గోగర్ల శ్రీనిత్ సాయి (బ్రాంజ్ మెడల్స్) సాధించారని తెలంగాణ రాష్ట్ర టైక్వాండో అసోసియేషన్ టెక్నికల్ కమిటీ చైర్మన్ మాస్టర్ జిల్లపల్లి వెంకటస్వామి తెలిపారు. విజేతలకు శిక్షణను ఇచ్చిన జంగ పెల్లి అజయ్ ని తెలంగాణ రాష్ట్ర టైక్వాండో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అయిన మూట శ్రీనివాస్, కురువ శ్రీహరి, ట్రెజరర్ సంతోష్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా టైక్వాండో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అయిన బుచ్చి రామారావు, జిల్లపల్లి వెంకటస్వామి, ట్రెజరర్ సుధాకర్, అభినందించారు. థాయిలాండ్ ఇంటర్నేషనల్ ఛాంపియన్షిప్ లో పాల్గొని పథకాలు సాధించి తిరిగి స్వదేశానికి వచ్చిన విజేతలకు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా టైక్వాండ్ అసోసియేషన్ తరపున మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో భాజా భజంత్రీల తో బాణసంచా కాలుస్తూ భారీ ఊరేగింపు నిర్వహించడం జరిగినది.



## ఇందిరా మహిళా శక్తి భవనం పనులను వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) ఆగస్టు 8**

జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవనాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శనివారం పరిశీలించారు. భవన నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న ఆయన, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళల సాధికారత కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ భవనం అందుబాటులోకి వస్తే మహిళా సంఘాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. భవనానికి సంబంధించి మిగిలి ఉన్న బ్యాలెన్స్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యంగా విద్యుత్ సరఫరా, తాగునీటి వసతి, పెయింటింగ్ మరియు ఫినిషింగ్ పనుల్లో ఎక్కడా జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ, గడువులోగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను, సంబంధిత శాఖా అధికారులను ఆదేశించారు. భవనం ప్రారంభమైతే జిల్లాలోని మహిళా సంఘాల కార్యకలాపాలకు, శిక్షణ కార్యక్రమాలకు వేదికగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డిఆర్డిఓ సన్యాసయ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వరి వేసి రైతులు నష్టపోవద్దు ; జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

- జిల్లాలో వచ్చే ఆరు నెలల పాటు లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం
- రైతులతో మాట – పంట మార్పిడికి బాట తో 10 రోజుల పాటు పంట మార్పిడి పథకం స్పెషల్ డ్రైవ్

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) ఆగస్టు 8**

జిల్లాలో వాతావరణం అనుకూలించేలా లేనందున, ఈ ఏడాది వానలు ఆశించిన స్థాయిలో పడకపోవడంతో రైతులు వరి వేసి నష్టపోవద్దని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ రైతులకు విజ్ఞప్తి చేశారు. జూన్, జూలై నెలల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైందని, రాబోయే సెప్టెంబర్‌లోనూ ఎల్ నినో ప్రభావంతో వానలు తక్కువగానే ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో రైతులు వరి సాగుకు వెళ్లకుండా ఆరుతడి పంటలు వేసుకోవాలని ఆయన సూచించారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ తో కలిసి ఎల్ నినో ప్రభావంపై అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం, నాగార్జున సాగర్, ఎస్సారెస్పీ, ప్రాజెక్టులలో సమృద్ధిగా నీరు లేనందున నీటి విడుదల పై స్పష్టత లేదన్నారు. జిల్లాలోని 190 పెద్ద చెరువుల్లో చాలా వరకు 25 నుంచి 50 శాతం నీటితోనే ఉన్నాయని, భూగర్భ జలాలు కూడా రీఛార్జ్ కావడం లేదని తెలిపారు. ప్రస్తుతం ఆగస్టు 8వ తేదీకి వచ్చేశామని, ఇప్పుడు వరి నాట్లు వేస్తే అవి కోతకు వచ్చేసరికి నవంబర్, డిసెంబర్ అవుతుందని కలెక్టర్ వివరించారు. అప్పటికి వర్షాలు ఉండవని, ప్రాజెక్టుల్లో నీళ్లు అయిపోతే పంట ఎండిపోయి రైతులు భారీగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. జిల్లాలో ఇంకా 2.35 లక్షల ఎకరాల్లో సాగు ప్రారంభం కావాల్సి ఉందని, ఆ రైతులంతా ఆలోచించుకోవాలని కోరారు.

### 10 రోజుల పాటు పంట మార్పిడి పథకం స్పెషల్ డ్రైవ్

పంట మార్పిడిపై రైతుల్లో అవగాహన కల్పించేందుకు రైతులతో మాట – పంట మార్పిడికి బాట అనే పంట మార్పిడి పథకాన్ని స్పెషల్ డ్రైవ్ గా తీసుకొని ఈ నెల 10 వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. 10 రోజుల పాటు ప్రతి అధికారి కనీసం 10 మంది రైతులను వ్యక్తిగతంగా కలిసి అవగాహన కల్పిస్తారన్నారు. తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఏఈఓలు, మహిళా సంఘాల ప్రతినిధులు ఇందులో పాల్గొంటారని, గ్రామ స్థాయిలో రైతు వేదికల ద్వారా ప్రత్యామ్నాయ పంటల లాభాలను వివరిస్తారని తెలిపారు. వరికి బదులు కందులు, పెసర్లు, మినుములు, మొక్కజొన్న వేరుశనగ, ఆయిల్ ఫామ్ వంటి ఆరుతడి పంటలు, కూరగాయలు పండించాలని రైతులకు సూచించారు.

### కరువు వచ్చిన అండగా ఉంటాం – తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్

రాష్ట్రంలో కరువు పరిస్థితులు కనిపిస్తున్నా ప్రజలెవరూ అధైర్యపడొద్దని, ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ భరోసా ఇచ్చారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు వరికి బదులు ఆరుతడి పంటలు వేసుకోవాలని, సాగునీటి కష్టాల నుంచి గట్టెక్కేందుకు సాగర్‌లో వరుణ యాగం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ ఈనెల 10వ తేదీన నాగార్జున సాగర్‌లో "వరుణ యాగం" నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. యాదగిరిగుట్ట అర్చకుల ఆధ్వర్యంలో జరిగే ఈ క్రతువులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొంటారని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన 6 కేజీల సన్న బియ్యం ప్రభుత్వం అందిస్తుందని, నిత్యావసర వస్తువుల సరఫరాపై కూడా ప్రభుత్వం ఆలోచన చేస్తోందని వెల్లడించారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం మెస్ ఛార్జీలను 40 శాతం పెంచామని తెలిపారు. బాలికలకు కాస్మెటిక్ ఛార్జీలను 200 శాతం పెంచి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని తొండ గ్రామంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు 8 నెలల్లో పూర్తి చేస్తామన్నారు. ఈ పత్రికా విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్ బి.హరి సింగ్, ఇరిగేషన్ సి ఇ నాగభూషణం, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి.

## ఫైనాన్స్ షేర్లు ఢమాల్

దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిశాయి. రెండు రోజులుగా లాభాల్లో కదలాడిన సూచీలు.. తిరిగి అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. బ్యాంకింగ్, ఇతర ఆర్థిక షేర్లలో పెట్టుబడులను మదుపర్లు ఉపసంహరించుకున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ ముడి చమురు ధర మళ్లీ 80 డాలర్ల ఎగువకు చేరడం కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 455.59 పాయింట్లు లేదా 0.58 శాతం పతనమై 78,499.17 వద్ద ముగిసింది.

# తక్కువ నీటి అవసరంతో ఎక్కువ దిగుబడి వచ్చే పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

- రాష్ట్ర నీటిపారుదల, ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 8**



ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం, సూచిస్తున్నందున రైతులు తక్కువ నీటి అవసరంతో ఎక్కువ దిగుబడి వచ్చే ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర నీటిపారుదల, ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వానాకాలం సాగు, వన మహోత్సవం, పంట కుంటలు, స్మార్ట్ రేషన్ కార్డుల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉన్నందున రైతులు వరి మినహా తక్కువ నీటి అవసరం ఉన్న ఆరుతడి పంటలు సాగు చేసే విధంగా దృష్టి సారించాలని తెలిపారు. ఆ దిశగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించి ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాల వారీగా పరిశీలించగా 3 జిల్లాలలో అధిక వర్షపాతం, 21 జిల్లాలలో సాధారణ వర్షపాతం, 9 జిల్లాలలో లోటు వర్షపాతం నమోదయిందని, మండలాల వారీగా 126 మండలాలలో అధిక వర్షపాతం, 282 మండలాలలో సాధారణ వర్షపాతం, 205 మండలాలలో లోటు, 8 మండలాలలో భారీ లోటు వర్షపాతం నమోదయిందని తెలిపారు. భూగర్భ జలాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ సాగు అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో వానాకాలం 2026 లో సాధారణ సాగు విస్తీర్ణం 1 కోటి 32 లక్షల 38 వేల 714 ఎకరాల కాగా తుది సాగు విస్తీర్ణం 1 కోటి ఎనిమిది లక్షల 22 వేల 389 ఎకరాలుగా ఉందని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 99.81 లక్షల ఎకరాలలో పంటల సాగు జరిగిందని, పత్తి సుమారు 47.25 లక్షల ఎకరాలు, పప్పు ధాన్యాలు సుమారు 6.14 లక్షల ఎకరాలు, నూనె గింజలు సుమారు 3.76 లక్షల ఎకరాలు, చెరుకు సుమారు 38 వేల 149 ఎకరాలు, కూరగాయలు సుమారు 43 వేల 802 ఎకరాలలో సాగు జరుగుతుందని తెలిపారు. జూలై నెలలో నిర్వహించిన విత్తన మేళాల ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, 3 వేల 116 మంది రైతులు వివిధ పంటలకు సంబంధించిన విత్తనాలు కొనుగోలు చేశారని తెలిపారు. వానాకాలం సాగు అవసరాల కోసం గోదావరి, కృష్ణా బేసిన్లలోని ప్రాజెక్టుల ద్వారా సాగునీటి విడుదలకు కార్యాచరణ సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు.

### వన మహోత్సవం

2026 వన మహోత్సవం క్రింద రాష్ట్ర వ్యాప్తంగా 16.06 కోట్ల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించగా ఇప్పటి వరకు 6.28 కోట్ల మొక్కలు నాటడం/ పంపిణీ చేయడం ద్వారా 39 శాతం ప్రగతి సాధించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నర్సరీల్లో 16.29 కోట్ల మొక్కలు అందుబాటులో ఉన్నాయని, అవెన్యూ ప్లాంటేషన్ క్రింద 176.959 కిలోమీటర్ల మేర రహదారుల వెంట, కాలువ కట్టలు, చెరువుగట్లు, వ్యవసాయ భూముల కట్టల వెంట మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బ్లాక్ ప్లాంటేషన్ లో సామాజిక, వ్యవసాయ, చెరువు శిఖం, ప్రభుత్వ భూములు, స్మృతి వనాలు, డంపింగ్ యార్డు, స్మశాన వాటిక లలో, సంస్థాగత ప్లాంటేషన్ లో ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, కళాశాలలు, పాఠశాలలు, హౌసింగ్ కాలనీలు, ఆసుపత్రులు, ఇతర సంస్థలలో, ఇంటి ఆవరణలలో, పారిశ్రామిక ప్రాంతాలలో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ క్రమంలో వివిధ ప్రభుత్వ శాఖలకు మొక్కలు నాటేందుకు లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని, నాటిన ప్రతి మొక్కను తప్పనిసరిగా ౧+ఖీవీ×ూ పోర్టల్‌లో జియో ట్యాగింగ్ చేసి, వాటి మనుగడ శాతాన్ని నిరంతరం నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.

### సమగ్ర వ్యవసాయ క్షేత్ర చెరువులు

స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో సమగ్ర వ్యవసాయ క్షేత్ర చెరువుల పథకం పనులను వేగవంతం చేయాలని తెలిపారు. రాష్ట్రంలోని 31 జిల్లాలలో 13 వేల 46 క్షేత్ర చెరువుల నిర్మాణాన్ని లక్ష్యంగా నిర్దేశించగా ఈ నెల 15 నాటికి అన్ని పనులను ప్రారంభించి పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు. "ఒకే చెరువు – – ఆరు రకాల జీవనోపాధులు" అనే భావనతో నీటిపారుదల, చేపల పెంపకం, పాడి పరిశ్రమ, కూరగాయల సాగు, పశు గ్రాస అభివృద్ధి, సేంద్రీయ ఎరువుల తయారీ వంటి కార్యక్రమాల ద్వారా మహిళా రైతుల ఆదాయాన్ని పెంచేలా శాఖల మధ్య సమన్వయంతో పని చేయాలని సూచించారు.

### స్మార్ట్ రేషన్ కార్డుల అమలు

పౌర సరఫరాల వ్యవస్థను మరింత పారదర్శకంగా, భద్రతాయుతంగా మార్చేందుకు ప్రభుత్వం తెలంగాణ స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశపెడుతుందని తెలిపారు. డిజిటల్ సంతకం, హోలోగ్రామ్, వాటర్‌మార్క్, ఎన్‌క్రిప్టెడ్ క్యూ.ఆర్. కోడ్, యు.వి. లోగో తదితర అత్యాధునిక భద్రతా ఫీచర్లతో స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించడం జరిగిందని తెలిపారు. మొత్తం 1 కోటి 6 లక్షల 20 వేల 92 రేషన్ కార్డుల ద్వారా 3 కోట్ల 42 లక్షల 57 వేల 109 మంది లబ్ధిదారులకు ప్రతినెల 2.16 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా 16 లక్షల 32 వేల 810 రేషన్ కార్డులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. వర్షపాతం, భూగర్భ జలాలు, పంటల సాగు, విత్తనాల లభ్యత, సాగునీటి పరిస్థితులను జిల్లా స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని, వన మహోత్సవం లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయడంతో పాటు ప్రతి మొక్కను జియో ట్యాగింగ్ చేసి మనుగడను పర్యవేక్షించాలని సూచించారు. సమగ్ర వ్యవసాయ క్షేత్ర చెరువుల పనులను వేగవంతం చేసి, తెలంగాణ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శాంతారామ్ జిల్లా అటవీ అధికారి కిషన్ జాదవ్, జిల్లా అదనపు కలెక్టర్లు, పి.చంద్రయ్య, వి.రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మొహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో వానాకాలం సాగు, వన మహోత్సవం, పంట కుంటలు, స్మార్ట్ రేషన్ కార్డుల అమలు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పంటల మార్పు, ప్రత్యామ్నాయ పంటల సాగు, లోటు వర్షపాతంపై రైతులకు వివరించాలని, శాఖల వారిగా కేటాయించిన వనమహోత్సవం లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా సాధించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. పంట కుంటల నిర్మాణం, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియలను సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బాలాజీ స్కూల్లో ఘనంగా బోనాల సంబరాలు

**నర్సంపేట రూరల్, ఆగస్టు 08, ప్రజా తీర్పు ప్రతినిధి:**

బాలాజీ విద్యాసంస్థల్లో ఒకటైన బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ నర్సంపేట లో శనివారం అనగా 8 –8 –2026 బోనాల పండగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఏ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి మరియు ట్రెజరర్ వనజపాల్గొని బోనాల జాతర పండుగ యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఆషాడ మాసంలో తెలంగాణలో బోనాల జాతరను ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిజరుపుకుంటారని అన్నారు. విద్యార్థులు బోనాలు ఇంటి వద్ద తయారు చేసుకొని వచ్చారు .మరికొందరు పోతురాజుల వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి మరియు ఉపాధ్యాయ బృందం , విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యూపీఐపై దోబూచులాట!




తొలుత డిజిటల్ పేమెంట్స్‌ను ప్రోత్సహిస్తూ యావత్తూ ప్రజానీకానికి అలవాటు చేసిన మోదీ ప్రభుత్వం.. ఇప్పుడు చార్జీల బాదుడుకు తెరతీసింది. గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం, భీమ్ తదితర యూపీఐ లావాదేవీలపై 'మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్)'ను విధిస్తూ రూపొందించిన బిల్లుకు గురువారం లోక్‌సభ గుట్టుచప్పుడు కాకుండా ఆమోదం తెలిపింది. తద్వారా యూపీఐ పేమెంట్స్, రూపే డెబిట్ కార్డు పేమెంట్స్‌పై చార్జీలు వసూలు చేసుకొనే అధికారం బ్యాంకులకు, పేమెంట్ సిస్టమ్ ప్రొవైడర్లకు (పీఎస్పీ) ఇస్తూ కేంద్రం తలుపులు బార్లా తెరిచింది. అయితే, కేంద్రం నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో నష్టనివారణ చర్యలకు దిగిన కేంద్ర ఆర్థిక శాఖ శనివారం ఓ ప్రకటనను విడుదల చేసింది. వ్యక్తుల మధ్య జరిగే (పీ2పీ) యూపీఐ లావాదేవీలన్నీ యథావిధిగా ఉచితంగానే కొనసాగుతాయని తెలిపింది. అయితే, వ్యాపారులకు సంబంధించిన లావాదేవీలపైనే నామమాత్రపు ఎండీఆర్ ఉంటుందని తెలిపింది. డెబిట్, క్రెడిట్ కార్డుల ఎండీఆర్ కంటే ఈ చార్జీ తక్కువగా ఉంటుందని తెలిపింది. కాగా కేంద్రం ప్రకటనపై ప్రజలు భగ్గుమంటున్నారు.

# భూసేకరణ, పునరావాసానికి నిధుల కొరత రానివ్వం

- రూ.5 వేల కోట్ల విడుదలకు లైన్ క్లియర్
- నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 8.**



రాష్ట్ర వ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ( ఎల్ ఏ ), పునరావాసం--పునర్నిర్మాణం (ఆర్ అండ్ ఆర్) కోసం ప్రాధాన్యత ప్రాతిపదికన రూ.5 వేల కోట్లు సమకూర్చేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఇందులో ఇప్పటికే రూ.2 వేల కోట్లు విడుదలయ్యాయని, మిగిలిన రూ.3 వేల కోట్లు విడుదల ప్రక్రియలో ఉందని తెలిపారు. నిధుల కొరత కారణంగా పూర్తికి చేరువలో ఉన్న ఏ సాగునీటి ప్రాజెక్టు కూడా నిలిచిపోవడానికి వీల్లేదని స్పష్టం చేశారు.కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల పరిధిలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టులపై శనివారం హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో నిర్వహించిన సమగ్ర సమీక్షలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తోపాటు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, నాలుగు జిల్లాల కలెక్టర్లు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు.

### భూసేకరణకు నిధులు అడగండి.. ఆలస్యం చేయొద్దు

ప్రాజెక్టుల నిర్మాణంలో భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్, అటవీ, పర్యావరణ అనుమతులను సాధారణ పరిపాలనా అంశాలుగా చూడకుండా అత్యంత ప్రాధాన్య అంశాలుగా తీసుకోవాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ఏ ప్రాజెక్టుకు ఎంత నిధి అవసరమో వెంటనే ప్రతిపాదనలు పంపాలని, అవసరమైన ఆర్థిక అనుమతులు, టోకెన్లు పొందడంలో జాప్యం చేయవద్దని సూచించారు. ఇంజినీరింగ్ పనులు ఒకవైపు కొనసాగుతుండగానే సాధ్యమైన ప్రాంతాల్లో భూసేకరణ, భూ యజమానులకు పరిహారం చెల్లింపు, నిర్వాసిత కుటుంబాల పునరావాస ప్రక్రియను సమాంతరంగా చేపట్టాలని స్పష్టం చేశారు. ఇప్పటికే వేల కోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చించిన ప్రాజెక్టులను వీలైనంత త్వరగా పూర్తి చేసి వాటి ఫలాలను రైతులకు అందించడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారని ఉత్తమ్ తెలిపారు.

### మిడ్‌మానేరు ఎడమ కాలువకు మళ్లీ కదలిక

సుమారు నాలుగున్నరేళ్లుగా నిలిచిపోయిన మిడ్‌మానేరు ఎడమ కాలువ మిగులు పనులను తక్షణమే పునఃప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. పనులకు అడ్డంకిగా మారిన భూసంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించాలని చెప్పారు. సవరించిన అంచనాలు సిద్ధం చేయడం, భూసేకరణ, టెండర్ల ప్రక్రియ, చట్టబద్ధ అనుమతుల సాధన–ఇవన్నీ ఒకదాని తర్వాత మరొకటి కాకుండా సమాంతరంగా ముందుకు సాగాలని స్పష్టం చేశారు. ప్రక్రియల పేరుతో మరోసారి పనులు నిలిచిపోకుండా నిర్దిష్ట కాలపరిమితితో కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు.

### పత్తిపాకతో 2.40 లక్షల ఎకరాల ఆయకట్టుకు భరోసా

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో ప్రతిపాదించిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి పత్తిపాక రిజర్వాయర్ను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని ఉత్తమ్ ఆదేశించారు. ఈ పథకం ద్వారా కొత్తగా 10 వేల ఎకరాలకు సాగునీరు అందించడంతోపాటు కాకతీయ ప్రధాన కాలువలో డి–83 నుంచి డి–94 వరకు ఉన్న 2.40 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.ధర్మపురి, చొప్పదండి, పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాలకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరనుంది. పత్తిపాక వద్ద 3 టీఎంసీలు లేదా 5 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మించే రెండు ప్రత్యామ్నాయాలను అధికారులు పరిశీలిస్తున్నారు. లైడార్ సర్వే, డేటా ప్రాసెసింగ్ ఇప్పటికే పూర్తయ్యాయని, బోర్‌హోల్ డ్రిల్లింగ్, ట్రయల్ పిట్స్, జియోటెక్నికల్ పరిశోధనలు కొనసాగుతున్నాయని అధికారులు మంత్రికి వివరించారు. ఆగస్టు నెలాఖరులోగా డీపీఆర్ సమర్పిస్తామని తెలిపారు.

### రోళ్లవాగు 96 శాతం పూర్తి

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని రోళ్లవాగు ప్రాజెక్టుపైనా మంత్రి ప్రత్యేకంగా సమీక్షించారు. ఇప్పటికే ప్రాజెక్టు పనులు 96 శాతం పూర్తయ్యాయి. ప్రస్తుతం ఉన్న 0.250 టీఎంసీల నిల్వ సామర్థ్యాన్ని 0.949 టీఎంసీలకు పెంచి, స్థానిక పరీవాహక ప్రాంతం నుంచి లభించే నీటిని సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా చివరి ఆయకట్టులోని దాదాపు 15 వేల ఎకరాలకు సాగునీటి భరోసా కల్పించడం ప్రాజెక్టు లక్ష్యం. మూడు బండ్లు, సర్‌ప్లస్ వీర్, హెడ్ స్లూయిస్‌లతో సహా ప్రధాన నిర్మాణాలు దాదాపుగా పూర్తయ్యాయి. అయితే బండ్–2లో కొంత భాగం అటవీ భూమిలో ఉండటంతో మిగిలిన పనులు అటవీ అనుమతుల కోసం ఎదురుచూస్తున్నాయి. ప్రత్యామ్నాయ అటవీకరణకు అవసరమైన భూమిని ఇప్పటికే గుర్తించడంతోపాటు వన్యప్రాణుల సంరక్షణకు సంబంధించిన మిటిగేషన్ ప్లాన్‌కు ఆమోదం లభించినట్లు అధికారులు వివరించారు. మిగిలిన అనుమతుల ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

### ప్రతి సమస్యకు 'యాక్షన్ పాయింట్'

ప్రాజెక్టుల వారీగా పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్, అటవీ, పర్యావరణ అనుమతులపై ప్రత్యేక జాబితా సిద్ధం చేయాలని ఉత్తమ్ ఆదేశించారు. ఏ ప్రాజెక్టులో ఏ సమస్య ఉంది? దాని పరిష్కారానికి ఎంత నిధి అవసరం? ప్రస్తుతం ఏ దశలో ఉంది? ఎప్పటిలోగా పరిష్కరిస్తారు? అనే అంశాలన్నింటినీ స్పష్టంగా నమోదు చేయాలని చెప్పారు. సమీక్షలో ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన ప్రతి సమస్యను 'యాక్షన్ పాయింట్'గా మార్చాలని, తదుపరి సమావేశం నాటికి వాటిపై తీసుకున్న చర్యల నివేదికను సమర్పించాలని అధికారులకు స్పష్టం చేశారు. "భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ లేదా అటవీ అనుమతుల కారణంగా ఏ సాగునీటి ప్రాజెక్టు నిలిచిపోయినా వెంటనే ప్రతిపాదనలు పంపండి. నిధులకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తుంది. ప్రాజెక్టులను పూర్తి చేసి నిర్దేశిత ఆయకట్టుకు మరింత ఆలస్యం లేకుండా నీరు అందించడమే మా లక్ష్యం" అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. సమీక్షలో నాలుగు జిల్లాల కలెక్టర్లతో పాటు ఇంజినీర్–ఇన్–చీఫ్ (జనరల్) ఓ.వి. రమేష్‌బాబు, నీటిపారుదల శాఖ జాయింట్ సెక్రటరీ కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఫైనల్లో అష్మిత

భారత యంగ్ షట్లర్ అష్మిత చాలిహా కొరియా మాస్టర్స్ సూపర్ 300 టోర్నమెంట్‌లో అద్భుత ప్రదర్శనను కొనసాగిస్తూ కెరీర్‌లో తొలిసారి బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో 26 ఏండ్ల అష్మిత 21-13, 16-21, 21-13 తో భారత్‌కే చెందిన రక్షిత శ్రీ రామ్‌రాజ్‌ను ఓడించింది. 48 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో అష్మిత ఆరంభం నుంచే దూకుడు కనబరిచి విజయం సాధించింది. ఆదివారం జరిగే ఫైనల్లో నాలుగో సీడ్, ప్రపంచ 35వ ర్యాంకర్ హాన్ జియాన్ జి (చైనా)తో తలపడనుంది.



# ఆశిష్ యాదవ్‌కు రజతం

వరల్డ్ అథ్లెటిక్స్ అండర్-20 చాంపియన్‌షిప్‌లో భారత్ పతకాల ఖాతా తెరిచింది. పురుషుల జావెలిన్ త్రోలో ఆశిష్ యాదవ్ రజతం సాధించాడు. భారత కాలమానం ప్రకారం శు క్రవారం అర్ధ రాత్రి జరిగిన ఫైనల్లో 19 ఏండ్ల అశిష్ మూడో ప్రయత్నంలో ఈటెను 74.09 మీటర్ల దూరం విసిరి రెండో స్థానంలో నిలిచాడు. దాంతో డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్ నీరజ్ చోప్రా తర్వాత ఈ టోర్నీ జావెలిన్ త్రో ఈవెంట్‌లో పతకం నెగ్గిన భారత రెండో అథ్లెట్‌గా ఆశిష్ రికార్డు సృష్టించాడు. 2016లో నీరజ్ చోప్రా 86.48 మీటర్లతో ప్రపంచ జూనియర్ రికార్డుతో స్వర్ణం గెలుచుకున్నాడు. కాగా, మహిళల హైజంప్‌లో పూజ సింగ్ 1.79 మీటర్ల ఎత్తు నుంచి దూకి ఫైనల్‌కు అర్హత సాధించింది. పురుషుల లాంగ్ జంప్‌లో షానవాజ్ ఖాన్, జిథిన్ అర్జు న్ ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకున్నారు.

# పడిక్కల్ తడాఖా.. దేవదత్ అజేయ శతకం



## మెరిసిన జడేజా, రాహుల్, సుతార్
## తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 357/6

యువ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ (164 బంతుల్లో 18 ఫోర్లతో 142 నాటౌట్) తన తడాఖా చూపెట్టాడు. టెస్టు సిరీస్‌కు ముందు శ్రీలంక క్రికెట్ ఎలెవన్‌తో మూడు రోజుల వామప్ మ్యాచ్‌లో అజేయ, అద్భుత శతకంతో మెరిశాడు. రెండో రోజు ఆటలో క్లాసిక్ ఇన్నింగ్స్‌తో చెలరేగిన పడిక్కల్.. గాయంతో సిరీస్‌కు దూరమైన సాయి సుదర్శన్ స్థానంలో తుది జట్టులో చోటు ఖాయం చేసుకున్నాడు. పడిక్కల్‌తో పాటు సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా (63), కేఎల్ రాహుల్ (40), మానవ్ సుతార్ (41), గుర్నూర్ బ్రార్ (36 నాటౌట్) కూడా మెప్పించడంతో శనివారం తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 90 ఓవర్లలో 357/8 స్కోరు చేసింది. లంక తొలి ఇన్నింగ్స్ స్కోరుకు (363) ఆరు పరుగుల దూరంలో నిలిచింది. ఫ్లాట్ పిచ్‌పై ఓపెనర్ యశస్వి జైస్వాల్ (0), సీనియర్ కీపర్ రిషబ్ పంత్ (2), ధ్రువ్ జురెల్ (1) పూర్తిగా నిరాశపరిచారు. లంక బౌలర్లలో రమేశ్ మెండిస్, అసంక మనోజ్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. చేతి వేలి గాయానికి గురైన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్‌కు కూడా దూరంగా ఉన్నాడు

### దేవదత్ ముందుండి

భారత ఇన్నింగ్స్‌లో పడిక్కల్ ఆటే హైలైట్. బ్యాటింగ్‌కు అనుకూలించిన పిచ్‌పై మైదానం నలుమూలలాఅద్భుతమైన బౌండరీలతో అలరించాడు. ఆట ప్రారంభంలోనే విశ్వ ఫెర్నాండో (1/42) బౌలింగ్‌లో భారీ షాట్‌కు ప్రయత్నించి ఓపెనర్ యశస్వి జైస్వాల్ ఎదుర్కొన్న రెండో బంతికే ఔటయ్యాడు. ఈ దశలో స్టాండిన్ కెప్టెన్ రాహుల్‌తో కలిసి పడిక్కల్ రెండో వికెట్‌కు 96 పరుగులు జోడించాడు. రాహుల్ నిలకడగా ఆడగా, పడిక్కల్ తనదైన శైలిలో ఫుల్ లెంగ్త్ బంతులను కవర్ డ్రైవ్స్, పాయింట్ మీదుగా కట్ షాట్లతో బౌండరీలు బాదాడు. లంక పేసర్ విజయసుందర బౌలింగ్‌లో వరుస ఫోర్లతో విరుచుకుపడిన పడిక్కల్, షార్ట్ పిచ్ బంతులను అలవోకగా పుల్ షాట్లు ఆడాడు. పేసర్ల బౌలింగ్‌లో నటరాజా స్టయిల్ షాట్లతో కనువిందు చేశాడు. రాహుల్ వెనుదిరిగిన తర్వాత అతనికి జడేజా తోడయ్యాడు. విదేశీ మైదానాల్లో మిడిల్ ఆర్డర్ బ్యాటర్‌గా తానెంత విలువైన ఆటగాడినో నిరూపించిన జడేజా.. మూడో వికెట్‌కు పడిక్కల్‌తో కలిసి 72 పరుగులు జోడించాడు. మరో ఎండ్‌లో తన జోరు కొనసాగిస్తూ 121 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్న తర్వాత దేవదత్ రిటైర్డ్ హర్ట్‌గా వెళ్లాడు.

### కీపర్లు ఫెయిల్.. మెప్పించిన మానవ్

భారీ అంచనాలున్న స్టార్ వికెట్ కీపర్ రిషబ్ పంత్ తీవ్రంగా నిరాశపరిచాడు. ఆఫ్ స్పిన్నర్ మెండిస్ బౌలింగ్‌లో లాంగ్ ఆన్ మీదుగా భారీ షాట్ ఆడేందుకు ప్రయత్నించి లాంగాఫ్‌లో క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. దక్షిణాఫ్రికా టెస్టు సిరీస్ తర్వాత మరోసారి స్పిన్ ఎదుర్కోవడంలో బ్యాకప్ కీపర్ ధ్రువ్ జురెల్ (1) తన సాంకేతిక లోపాన్ని బయటపెట్టుకున్నాడు. మెండిస్ బౌలింగ్‌లో డిఫెన్స్ ఆడగా ఇన్‌సైడ్ ఎడ్జ్ తీసుకున్న బంతి షార్ట్ స్క్వేర్ లెగ్ ఫీల్డర్ చేతుల్లోకి వెళ్లింది. పంత్, జురెల్ వెంటవెంటనే ఔటైన తర్వాత జడేజా, మానవ్ సుతార్ ఐదో వికెట్‌కు 76 పరుగులు జోడించి ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు. తొలి విదేశీ పర్యటనలో ఉన్న సుతార్ ఆకట్టుకున్నాడు. ఆట చివర్లో పడిక్కల్ మళ్లీ బ్యాటింగ్‌కు వచ్చి సారాంశ్ జైన్ (22), గుర్నూర్ బ్రార్‌తో కలిసి విలువైన పరుగులు జోడించాడు. టీ20 స్టయిల్లో బ్యాటింగ్ చేసిన గుర్నూర్ ఆఖరి ఓవర్లలో నాలుగు సిక్సర్లు కొట్టి రెండో రోజు ఆటకు అద్భుత ముగింపు ఇచ్చాడు. చివరి రోజు ఇరు జట్లు చెరో 45 ఓవర్లు బ్యాటింగ్ చేస్తాయి.

### సంక్షిప్త స్కోర్లు

లంక ఎలెవన్ తొలి ఇన్నింగ్స్: 363/8; భారత్ తొలి ఇన్నింగ్స్ : 90 ఓవర్లలో 357/6 ( పడిక్కల్ 142 నాటౌట్, జడేజా 63, సుతార్ 41, మనోజ్ 2/32).



బెంగుళూరులో జరిగిన ఓబీసీ 11వ జాతీయ మహాసభలో మాట్లాడుతున్న డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

- బీసీ లకు జనాభా దామాషా రిజర్వేషన్లు పార్లమెంటులో ప్రవేశ పెట్టాలి

**నర్సంపేటరూరల్‌ఆగస్టు 08, ప్రజా తీర్పు ప్రతినిధి:**

కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆగస్టు 7న జరిగిన అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహా సభకు కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరైన సభలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కు 2 నిమిషాల సమయం కల్పించారని తెలిపారు. బీసీ మహాసభలో డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ 2023 ఎన్నికల సమయంలో కామారెడ్డి సభలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీనీ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కులగణన చేపట్టాలని సూచించారు. బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేసేంత వరకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని నిలదీసి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేంత వరకు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పై పార్లమెంటులో ఒత్తిడి తేవాలని కాంగ్రెస్ పార్టీనీ డ్యాగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కర్ణాటక రాష్ట్రం లోని బెంగళూరు లో జరిగిన 11వ ఓబీసీ సమావేశంలో నాకూ అవకాశం కల్పించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కు వరంగల్ జిల్లా తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సంగని మల్లేశ్వర్, విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాడి మల్లయ్య యాదవ్, అరెగంటి నాగరాజు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ, జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య, బహుజన నాయకుడు శనిగరపు సుమన్, కంచ కుమారస్వామి కురుమ, చెన్నూరి స్వామి ముదిరాజ్ లతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి 108 సిబ్బంది అత్యవసర చికిత్స

- సిబ్బంది ఈ ఎం టి రవి, పైలట్ రాజు చొరవతో ప్రాణాపాయం నుంచి బయటపడిన కుమారస్వామి

**నర్సంపేట రూరల్ ఆగస్టు 08, ప్రజా తీర్పు ప్రతినిధి:**



గురిజాల గ్రామానికి చెందిన కుమారస్వామి అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన 108 సిబ్బంది ఈఎంటీ పాలడుగుల రవి, పైలట్ చల్ల రాజు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అపస్మారక స్థితిలో ఉన్న కుమారస్వామిని పరీక్షించిన ఈఎంటీ రవి, రక్తంలో గ్లూకోజ్ స్థాయి తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో వెంటనే ॥25 డెక్స్ట్రోజ్‌ను ×ు ద్వారా అందించారు. చికిత్స అనంతరం కుమారస్వామి అపస్మారక స్థితి నుంచి స్పృహలోకి వచ్చారు. అనంతరం 108 అంబులెన్స్ సిబ్బంది కుమారస్వామిని సమీపంలోని ఆసుపత్రికి తరలించి వైద్యుల పర్యవేక్షణలో చేర్పించారు. అత్యవసర సమయంలో వెంటనే స్పందించి ప్రాణాపాయ పరిస్థితి నుంచి బయటపడేందుకు సహాయపడిన 108 సిబ్బంది ఈఎంటీ పాలడుగుల రవి, పైలట్ చల్ల రాజును కుటుంబ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది అభినందించారు.

# కల్నాయక్ తండాలో రోడ్లపై మురుగు, వర్షపు నీరు

- తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు -- సమస్యను పరిష్కరించాలని వేడుకోలు.

**ప్రజాతిర్పు ప్రతినిధి, ఆగస్టు 8**



చెన్నరావుపేట : కోనాపురం కల్నాయక్ తండాలో సైడ్ కాలువల సదుపాయం లేకపోవడంతో మురుగు నీటితో పాటు వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోతోంది. దీంతో స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లపై రోజుల తరబడి నీరు నిల్వ ఉండటంతో దుర్వాసన వస్తోందని, దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడిన ప్రతిసారి పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని గ్రామస్తులు తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు రోడ్లపై వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని, నీటి నిల్వల కారణంగా అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను గ్రామ పంచాయతీ పాలకవర్గం దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని స్థానికులు పేర్కొన్నారు. అధికారులు స్పందించి వెంటనే సైడ్ కాలువలు ఏర్పాటు చేసి, రోడ్లపై నిలిచిన మురుగు, వర్షపు నీటిని తొలగించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కల్నాయక్ తండా ప్రజలు కోరుతున్నారు.

# ట్రైలర్ వచ్చేది ఆరోజే!



రవితేజ నటిస్తున్న ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా 'ఇరుముడి' ఈ నెల 21న ప్రేక్షకుల ముందుకురాబోతున్న విషయం తెలిసిందే. ఆధ్యాత్మిక విశిష్టత కలిగిన టైటిల్ కావడంతో ఈ సినిమా అందరి దృష్టిని ఆకర్షిస్తున్నది. తండ్రీకూతుళ్ల అనుబంధం, ఆధ్యాత్మిక అంశాల కలబోతగా కుటుంబ కథా చిత్రంగా తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'ఇరుముడి కట్టు' అనే అయ్యప్ప భక్తి ప్రధాన పాటతో పాటు ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభించింది.వీశీజుఅవం ఈ నెల 12న భీమవరంలో జరిగే వేడుకలో థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా శనివారం కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో రవితేజ రెండు పూర్తి భిన్నమైన అవతారాల్లో కనిపిస్తున్నారు.

# నానికి జోడీగా?



'లెనిన్'తో కెరీర్‌లో తొలి విజయాన్ని అందుకున్నది పూణే వయ్యారి భాగ్యశ్రీ బోర్సే. దీంతో ఈ అందాలభామకు అద్భుతమైన అవకాశాలు క్యూ కడుతున్నాయి. ప్రస్తుతం కోలీవుడ్ అగ్ర హీరో శివకార్తికేయన్ సరసన 'సెయోన్' సినిమాలో నటిస్తూ భాగ్యశ్రీ బోర్సే బిజీగా ఉన్నది. తాజా సమాచారం ప్రకారం టాలీవుడ్ అగ్ర హీరో నాని హీరోగా సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కనున్న 'బ్లడీ రోమియో' చిత్రంలోనూ కథానాయికగా భాగ్యశ్రీ బోర్సే పేరునే పరిశీలిస్తున్నట్టు ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నది.



## రేస్‌లో వెనకబడ్డ వయ్యారి భామ.. ఆ రెండు సినిమాల్లో ఒక్కటైనా హిట్ అవ్వాల్సిందే

టాలీవుడ్ ఆడియన్స్ కు హీరోయిన్ సురభి సుపరిచితమే. బీరువా, ఎక్స్ ప్రెస్ రాజా, ఒక్క క్షణం వంటి చిత్రాలతో టాలీవుడ్ అడియన్స్?కు దగ్గరయ్యింది ఈ ముద్దుగుమ్మ. తన అందంతో కుర్రకారును కట్టిపడేసింది. ఆ తర్వాత తెలుగులో అవకాశాలు రాకపోవడంతో తమిళంలో ఆడపాదడపా సినిమాలు చేసింది. కానీ అక్కడ కూడా పెద్దగా సక్సెస్ అవ్వలేదు. తెలుగు, తమిళం, కన్నడ భాషలలో మంచి గుర్తింపు తెచ్చుకుంది సురభి. కానీ అవకాశాలు మాత్రం ఆశించిన స్థాయిలోరాలేదు.యంగ్ హీరో సందీప్ కిషన్ నటించిన బీరువా సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది అందాల ముద్దుగుమ్మ సురభి. ఈ సినిమా సక్సెస్ తర్వాత సురభికి ఆఫర్లు బాగానే వచ్చాయి. వరుసగా సినిమాలు చేసింది. ఈ క్రమంలోనే 'ఎటాక్', 'జెంటిల్ మేన్', 'ఒక్క క్షణం', 'ఓటర్' తదితర చిత్రాల్లో నటించింది. కానీ ఈ సినిమాల్లో నాని సినిమా తప్ప మిగిలిన సినిమాలన్నీ నిరాశపరిచాయి. దాంతో ఈ అమ్మడికి మెల్లగా ఆఫర్స్ తగ్గుతూ వచ్చాయి. తమిళంలోనూ ఈ అమ్మడు పలు సినిమాలు చేసింది. అక్కడా ఈ బ్యూటీకి అదృష్టం కలిసి రాలేదు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020